www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
07 ఆగస్టు 2023
సంపుటి:1 సంచిక:287

# విశాల భారతి
తెలుగు దినపత్రిక

## కేసీఆర్ ఏం మాట్లాడుతారు..?

- నేడు అసెంబ్లీకి సీఎం
- రెండో గవర్నమెంట్లో చివరి సెషన్
- హామీలు, పథకాలపై స్పష్టత
- ఆర్థిక సాయంపై వివరణ
- ఆదివారం మొత్తం సీఎం స్పీచ్ పసందు



**హైదరాబాద్,విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర రెండో ప్రభుత్వంలో ఆఖరి అసెంబ్లీ సమావేశాలు నేటితో ముగియనున్నాయి. మూడు రోజుల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో తొలిరోజు సంతాప తీర్మానాలతో ముగియగా.. శుక్ర, శని వారాలు వరదలు, బిల్లులపై చర్చ జరిగింది. ఈ రెండు రోజులు మొత్తం మంత్రి కేటీఆర్ భుజాలపైనే

..మిగతా |2| లో



“ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని ఐటీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ప్రస్తుతం సభలో ఉన్న నేతలు విమర్శలు చేస్తున్నా తాము సమాధానం చెబుతున్నామన్నారు. కానీ పీసీసీ చీఫ్ మాత్రం సభ్యత లేకుండా 70 ఏండ్ల ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఉరివేసి రాళ్లతో కొట్టించాలని తప్పడు కూతలు కూశారని ఫైర్ అయ్యారు. ఇప్పటికే పలు అంశాలపై రేవంత్ మీద పరువు నష్టం దావా వేశామని.. కచ్చితంగా ఆయన అంతు చూస్తామని హెచ్చరించారు. పక్కరాష్ట్రం ముఖ్యమంత్రి జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబుకు ఇక్కడి అభివృద్ధి కనిపిస్తుంటే .. విపక్ష నేతలకు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు.

# రేవంత్ అంతు చూస్తాం

## ముఖ్యమంత్రిపై నోటికొచ్చినట్టు మాట్లాడతాడా?

- ఆర్టీఐ పేరుతో దందా..
- మేం ఎక్కడా అవినీతి చేయలేదు
- నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా
- ఐఏఎస్ లపై తప్పడు ఆరోపణలు చేస్తారా?
- అసెంబ్లీలో కేటీఆర్ ఫైర్

**విశాలభారతి, హైదరాబాద్:**

పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని ఐటీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ప్రస్తుతం సభలో ఉన్న నేతలు విమర్శలు చేస్తున్నా తాము సమాధానం చెబుతున్నామన్నారు. కానీ పీసీసీ చీఫ్ మాత్రం సభ్యత లేకుండా 70 ఏండ్ల ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఉరివేసి రాళ్లతో కొట్టించాలని తప్పుడు కూతలు కూశారని ఫైర్ అయ్యారు. ఇప్పటికే పలు అంశాలపై రేవంత్ మీద పరువు నష్టం దావా వేశామని.. కచ్చితంగా ఆయన అంతు చూస్తామని హెచ్చరించారు. పక్కరాష్ట్రం ముఖ్యమంత్రి జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబుకు ఇక్కడి అభివృద్ధి కనిపిస్తుంటే .. విపక్ష నేతలకు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. ఇవాళ

..మిగతా |2| లో


## వచ్చే నెలలో కాంగ్రెస్ ఫస్ట్ లిస్ట్



- 80 శాతం అభ్యర్థులతో మొదటి జాబితా
- స్క్రీనింగ్ కమిటీదే తుది నిర్ణయం
- ఆ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్

**హైదరాబాద్,విశాలభారతి:**

రాష్ట్రంలోని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ దూకుడుగా ముందుకు సాగుతోంది. వచ్చే నెలలో కాంగ్రెస్ పార్టీ మొదటి జాబితా విడుదల చేయబోతున్నారు. అభ్యర్థుల స్క్రీనింగ్ కమిటీ శనివారం సమావేశమైంది. అనంతరం ప్రచార కమిటీ చైర్మన్



## వరద బాధితులను ఆదుకోవాలి

- ప్రభుత్వానికి మావోయిస్ట్ లు లేఖ విడుదల

2



## ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

- కార్పొరేట్ , ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడి అరకట్టాలి
- అసెంబ్లీ ముట్టడించిన పిడిఎస్ యు నేతలు
- విద్యార్థి నాయకులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట, అరెస్ట్

2



# వరద బాధితులను ఆదుకోవాలి

**వరంగల్,విశాలభారతి:** తెలంగాణ ప్రభుత్వానికి మావోయిస్టు జేఎండబ్ల్యూపీ (JMWP) డివిజన్ కమిటీ లేఖ రాసింది. వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని లేఖలో కోరింది. అత్యంత భారీ వర్షంతో కొండాయి,మోరంచపల్లి జలదిగ్బంధంలో చిక్కుకుని చనిపోయిన వారందరికీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కొక్కరికి ఇల్లు, రూ.10 లక్షల రూపాయిలు వెంటనే చెల్లించాలన్నారు. జూలై 27న వచ్చిన అత్యంత భారీ వర్షంతో ములుగు, భూపాలపల్లి జిల్లాలను అతలాకుతలం చేసిందని లేఖలో తెలిపారు.భారీ వర్షాలతో వరదలు వచ్చి వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తూ కుంటలు, చెరువులు తెగిపోవడంతో కొండాయి, దొండ్ల, మల్యాల, ప్రాజెక్టు నగర్, బూర్గుపేట, మోరంచపల్లితో సహా చాలా గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో ప్రజలంతా అర్తనాదాలు, అహాకారాలు, అరణ్యరోదనలతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ గడిపారన్నారు.కొండాయిలో 8 మంది, మోరంచపల్లిలో నలుగురు, ప్రాజెక్టు నగర్‌లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు, బూర్గుపేటలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురితో సహా లెక్కలోకి రానివారు మరికొందరు వరదలో కొట్టుకుపోయి చనిపోయారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలక్ట్రానిక్ మీడియాలో, ప్రింట్ మీడియాలో ప్రచార ఆర్భాటాలు చేసింది కానీ ముందస్తుగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా బాధ్యతారహితంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని లేఖలో సూచించారు.ఈ వరదలతో తెగిన కుంటలను, చెరువులను వెంటనే పునరుద్ధరించాలన్నారు.

జంపన్న వాగు, మోరంచవాగు, చలివాగు పాటు అనేక వాగులు పక్కన ఉన్న పంట పొలాల్లో వేసిన ఇసుక మేటలను తీయడానికి ప్రభుత్వమే ఎకరాకు రూ.లక్ష వెంటనే ఇవ్వాలన్నారు.వరదలకు తెగిన రోడ్లను, వంతెనలను వెంటనే పునరుద్ధరించాలని హెచ్చరించారు.వర్షాలతో వాతావరణం కలుషితమై మలేరియాతో పాటు అన్ని రకాల జబ్బులకు వెంటనే మెడికల్ క్యాంపులు పెట్టి వైద్యం అందించాలన్నారు.

మరో పంట కోసం అన్ని రకాల విత్తనాలను ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని లేని యెడలా ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# కేసీఆర్ ఏం మాట్లాడుతారు..?

మొదటిపేజీ తరువాయి

వేసుకున్నారు. అసెంబ్లీలో అంతా తానై వ్యవహరించారు. విపక్షాలకు కౌంటర్ ఇస్తూనే.. తమ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చారు. ఓవైపు ఎంఐఎంను ఈసారి సైలెంట్గా ఉంచడంలో కేటీఆర్ కొంత సక్సెస్ అయ్యారు. ప్రతిసారి అసెంబ్లీ సమావేశాల్లో ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ ఏదో ఓ విషయంలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా మాట్లాడుతున్నారు. కానీ, ఈసారి సభలో అధికార పార్టీకి వంతుగా నిలిచారు. అటు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్బాబు ప్రశ్నలకు జవాబు ఇచ్చిన కేటీఆర్.. తనదైన శైలిలో వారిని ఎదుర్కొన్నారు. వందేండ్లు సీఎల్పీ హోదాలోనే ఉండాలంటూ భట్టిపై కౌంటర్ వేసిన కేటీఆర్.. గాంధీభవన్లో భట్టికి ఎసరు పెడుతున్నారంటూ కామెంట్స్ చేశారు. ఈ రెండు రోజుల అసెంబ్లీని కేటీఆర్ లీడ్చేస్తే.. ఆదివారం ఆఖరి రోజు మాత్రం సీఎం కేసీఆర్ రంగంలోకి దిగుతున్నారు. ఆఖరి సెషన్.. ఆఖరి రోజున కేసీఆర్ ప్రసంగంపై రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్నది. అసలు ఈ అసెంబ్లీ సమావేశాల ద్వారా సీఎం కేసీఆర్ఏం చెప్పదల్చుకున్నారనేది కొంత ఆసక్తిగా మారింది.

**నేటితో క్లోజ్.. కేసీఆర్ స్పీచ్పైనే చూపు**

రాష్ట్ర అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఆదివారంతో ముగియనున్నాయి. సమావేశాల చివరి రోజు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించనున్నారు. ఆదివారం సమావేశం ప్రారంభం కాగానే తొమ్మిదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతిపై లఘు చర్చ జరగనుంది. ఈ చర్చలో కేసీఆర్ మాట్లాడనున్నారు. ఇదిలా ఉంటే మరికొన్ని రోజుల్లో రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. దీంతో నేడు సీఎం కేసీఆర్ ఏం మాట్లాడబోతున్నారన్న అంశంపై సర్వత్రా పొలిటికల్‌గా ఆసక్తి రేపుతోంది. మరోవైపు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ బిల్లుకు ఆమోద ముద్ర వేసేందుకు గవర్నర్ తమిళిసై దగ్గరకు ఫైల్‌ను పంపించారు. కానీ అక్కడ నుంచీ క్లియరెన్స్ రాలేదు. కొన్ని అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ సీఎస్‌కు గవర్నర్ లేఖ రాశారు. ఇలా గవర్నర్‌ప్రభుత్వం మధ్య ఫైటింగ్ నడుస్తోంది. ఇవాల్టిలోగా ఆర్టీసీ విలీన బిల్లుపై గవర్నర్ సంతకం చేయకపోతే పెండింగ్‌లో పడిపోయే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆదివారం సీఎం కేసీఆర్ అసెంబ్లీ వేదికగా ఎవరిని టార్గెట్ చేస్తారు.. ఏం మాట్లాడతారన్న దానిపై ఉత్కంఠ నడుస్తోంది.

ఇంకోవైపు ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దూకుడు పెంచింది. ప్రత్యర్థులకు అవకాశాలు ఇవ్వకుండా సీఎం కేసీఆర్ వరాల జల్లులు కురిపిస్తున్నారు. ఇప్పటికే ఆయా వర్గాలకు పథకాలు ప్రకటించారు. వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. అటు తర్వాత ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం.. బీసీ, మైనారిటీలకు రూ.లక్ష సాయం.. ఇలా కొత్త కొత్త పథకాలను ప్రభుత్వం ప్రకటిస్తోంది. ఆదివారం కూడా శాసనసభలో సీఎం కేసీఆర్ మరికొన్ని తాయిలాలు ప్రకటించే అవకాశం ఉన్నట్లు చర్చ నడుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ, ఐఆర్ వంటి అంశాలపైనా సీఎం స్పష్టత ఇచ్చే అవకాశాలున్నాయి. దీంతో సీఎం కేసీఆర్ ప్రసంగం ఆదివారం ఆసక్తిగా మారనున్నది.

# వచ్చే నెలలో కాంగ్రెస్ ఫస్ట్ లిస్ట్

మొదటిపేజీ తరువాయి

మధుయాష్కి మీడియాకు వివరించారు. యాష్కి చెప్పిన ప్రకారం మొత్తం అభ్యర్థుల్లో 80 శాతం పేర్లతో మొదటి జాబితా రెడీ అవబోతోంది. ఆ జాబితాను వచ్చే నెలలో రిలీజ్ చేయటానికి కసరత్తు జరుగుతోందట. అభ్యర్థుల ఎంపికలో స్క్రీనింగ్ కమిటీదే ఫైనల్ నిర్ణయమని యాష్కి చెప్పారు.

మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 80 శాతం అంటే 95 సీట్లు. మరి నిజంగానే 95 సీట్లతో మొదటి జాబితా రిలీజ్ చేయగలుగుతుందా అన్నదే సందేహంగా మారింది. అభ్యర్థుల జాబితాను ముందుగా ప్రకటించటం వల్ల ఉపయోగం ఉంటుందని యాష్కి ప్రకటించింది వాస్తవమే. ఈ విషయంలో కర్నాటక మోడల్‌ను తెలంగాణలో కూడా అమలు చేయబోతున్నట్లు చెప్పారు. ఇంతవరకు ఎలాంటి వివాదంలేదు. కాకపోతే 95 సీట్లలో అభ్యర్థులను మొదటి జాబితాలో ప్రకటిస్తామని చెప్పటమే కొంచెం అనుమానంగా ఉంది.

సిట్టింగులు లేకపోతే పోయిన ఎన్నికల్లో ఓడిపోయిన వాళ్ళ నియోజకవర్గాల్లో టికెట్ కోసం పెద్దగా పోటీ ఉండకపోవచ్చు. అలాంటి నియోజకవర్గాలు మహా అయితే ఓ 30 ఉంటాయేమో. మరి మిగిలిన నియోజకవర్గాల మాటేమిటి? చాలా నియోజకవర్గాల్లో టికెట్ కోసం ఇద్దరికి మించిన నేతల మధ్య తీవ్రస్థాయిలో పోటీ ఉంటుంది. కాంగ్రెస్ అంటేనే గ్రూపుల గోలని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఎవరికి టికెటిచ్చినా మిగిలిన నేతలు పూర్తిగా వ్యతిరేకమవుతారు. సరే ఈ పద్ధతి ఇప్పుడు అన్నీ పార్టీల్లో వచ్చేసినా కాంగ్రెస్‌లో చాలా ఎక్కువగా ఉంది.

పైగా అధిష్టానం ఢిల్లీలో ఉంది కాబట్టి ఇక్కడ పీసీసీ అధ్యక్షుడిని కూడా కాదని డైరెక్ట్‌గా ఢిల్లీ వెళ్ళి అధిష్టానంతో మాట్లాడుకునేంత స్వేచ్ఛ సీనియర్లలో చాలామందికి ఉంది. తమకున్న పరిచయాలు, పలుకుబడితో పీసీసీ స్థాయిలో టికెట్‌కు రికమెండేషన్ జరగకపోయినా నేరుగా ఢిల్లీలో మాట్లాడుకుని టికెట్ తెచ్చుకోవటం కాంగ్రెస్‌లో మామూలే. ఇవన్నీ మధుయాష్కీకి తెలీవని అనుకునేందుకు లేదు. ఎందుకంటే మొదట్లో యాష్కీ కూడా ఇలా అవస్థలుపడిన నేతే. ఏదేమైనా 80 శాతం టికెట్లు వచ్చే నెలలో ప్రకటించేస్తామని చెప్పటం పెద్ద సాహసమనే చెప్పాలి.

# ఆర్టీసి బిల్లు పై ఉద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నారు

**- ఈటెల రాజేందర్**




**హైదరాబాద్ ,విశాలభారతి :** ఆర్టీసి బిల్లు పై ఉద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నారని బిజేపీ నేత ఈటెల రాజేందర్ అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వద్ద ఆయన మాట్లాడారు.ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడాన్ని స్వాగతిస్తున్నమని, ఆర్టీసి విలీనం బిజెపికి ఇష్టం లేదని ప్రచారం జరుగుతోందనీ, బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలని బట్టకాల్చి గవర్నర్ మీద వేస్తున్నారని అన్నారు. ఆర్టీసి ఉద్యోగులను తప్పుదోవ పట్టిస్తూ, బలవంతంగా రాజ్‌భవన్‌కు పంపారని, ఆర్టీసి ఉద్యోగులకు ఇప్పటికే రెండు పిఆర్సీలు బకాయిలు ఉన్నాయని, ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది" అని విమర్శించారు. తెలంగాణ సర్కార్, ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ గవర్నర్ అమోదం కోసం బిల్లును పంపించింది. అయితే, గవర్నర్ అందుబాటులో లేకపోవడంతోపాటు ప్రభుత్వాన్ని రాజ్‌భవన్ వర్గాలు న్యాయ వివరణ కోరుతూ.. బిల్లును పక్కన పెట్టింది. దీంతో ఆర్టీసి యూనియన్, గవర్నర్ బిల్లును అమోదించాలని డిమాండ్ చేస్తూ రాజ్‌భవన్ ముట్టడికి పిలుపునిచ్చింది.




# ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

**హైదరాబాద్,విశాలభారతి:** విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో ఛలో అసెంబ్లీ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన విద్యార్థి నాయకులు గన్ ఫౌండ్రి నుండి అసెంబ్లీ వైపు దూసుకొచ్చారు .దీనితో పోలీసులకు పీ.డీ.ఎస్.యు విద్యార్థి నాయకులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. అనంతరం 60 మంది నాయకులను బలవంతంగా అరెస్ట్ చేసి నాంపల్లి, ముషీరాబాద్,అబిడ్స్ పోలీస్ స్టేషన్స్ కి తరలించారు. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.మహేష్,ఎస్.వి.శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్ షిప్స్,రీయంబర్స్ మెంట్ డబ్బులు సుమారు 5వేల కోట్ల పైచిలుకు పెండింగ్ లో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న విద్యార్థి సంఘాలను అణచివేసేందుకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేన ప్రభుత్వ విద్య సంస్థల్లోకి మీడియాను/విద్యార్థి సంఘాలకు అనుమతి నిరాకరిస్తూ సర్క్యులర్ జారీ చేసిందని తక్షణమే దాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు కనీసం 3వేల రూపాయలు మెస్ ఛార్జీలు పెంచాలని ,సమస్యలను పరిష్కరించాలనీ కోరారు.కార్పొరేట్ విద్యాసంస్థలు/ప్రైవేటు యూనివర్సిటీలలో విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ జరుగుతున్నా కూడా ప్రభుత్వం నియంత్రించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో 18 ఎయిడెడ్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, తక్షణమే ఈ ఆలోచనలను మానుకొని అన్ని ఎయిడెడ్ కాలేజీలను ప్రభుత్వం సాధీనం చేసుకొని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు .ప్రభుత్వ యూనివర్సిటీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలనీ,ఉస్మానియా యూనివర్సిటీలో పెంచిన పీహెచ్డీ ఫీజులను తక్షణమే తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా క్షేత్రంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం శ్యామ్ ,రాజేశ్వర్,కిరణ్,రాష్ట్ర సహాయ కార్యదర్శిలు తిరుపతి,మస్తాన్,రాష్ట్ర నాయకులు వేణు,రాజేష్, శ్రీనివాస్,కార్తీక్,చందర్ రావు,పవన్,శ్యామ్,రాజేష్,రాణా ప్రతాప్,శ్రావ్య, నాగేశ్వరి, మిన్ను,చందు ,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను కేసీఆర్ శత్రువుల్లా చూస్తున్నారా?

- రెండేళ్లుగా చెల్లించని పీజు రియింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు
- విద్యార్థులు రోడ్డెక్కుతున్న పట్టించుకోని కేసీఆర్ సర్కార్
- ఆర్థిక ఇబ్బందుల్లో 15 లక్షల మంది స్టూడెంట్స్
- కాలేజీల నుంచి సర్టిఫికేట్లు పొందలేక, ఉద్యోగాలకు దరఖాస్తు చేయలేక నరకయాతన
- వాస్తు మీద ఉన్న సోయి..విద్యార్థుల భవిష్యత్ మీద ఎందుకు లేదని విమర్శలు
- సకాలంలో బకాయిలు రాక నిర్వహణ భారంతో మూతబడ్డ 300 కాలేజీలు



**హైదరాబాద్, విశాలభారతి:** తెలంగాణాలో పీజు రియింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ రాని విద్యార్థులు రోడ్డెక్కుతున్నారు. అయినా ఈ కేసీఆర్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదు. దాదాపు రూ.3,100 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం దాదాపు 15 లక్షల మంది స్టూడెంట్స్ ఆశగా ఎదురుచూస్తున్నారు. బంగారు తెలంగాణ అంటూ ప్రసంగాలతో ఊదరగొట్టే గులాబీపార్టీ నేతలు విద్యార్థుల పక్షాన ఎందుకు మాట్లాడటం లేదని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. నిన్నమొన్నటి దాకా విద్యార్థి సంఘాల నాయకులుగా ఉన్న కొందరు అధికార పార్టీలో పదవులు దక్కించుకొని విద్యార్థుల సమస్యలపై ఎందుకు కలిసి రావడం లేదని నిలదీస్తున్నారు.

**తామేలా చదువుకోవాలి**

రెండేళ్లుగా ఫీజుల బకాయులు, స్కాలర్ షిప్స్ బకాయిలు ఇవ్వకుంటే తామేలా చదువుకోవాలని స్టూడెంట్స్ ప్రశ్నిస్తున్నారు. ఇటీవల నూజివీడు రాజీవ్ గాంధీ ట్రిపుల్ ఐటిలో చదువు తున్న దాదాపు వేయి మంది ఇంజనీరింగ్ విద్యార్థులు తెలంగాణా ప్రభుత్వం ఫీజు చెల్లించకపోవడంతో సర్టిపికెట్లు కూడా పొందలేక, ఉద్యోగాలకు దరఖాస్తు చేయకలేక నరకయాతనపడ్డ విషయం రాష్ట్ర ప్రభుత్వ డొల్లతనాన్ని ఎత్తిచూపింది. వారి లాంటి పరిస్థితినే నేడు బంగారు తెలంగాణాలో చదువుతున్న కొన్నిలక్షల మంది విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. ఈ జాప్యాన్ని నిరసిస్తూ విద్యార్థి సంఘాలు, నేతలు ఏ రూపంలో నిరసన తెలిపిన అధికార పార్టీకి కనిపించడం లేదు. అధికార మదాన్ని ఎక్కించుకున్న కేసీఆర్ బ్యాచ్ విద్యార్థులను శత్రువులుగా చూస్తున్నట్లు అనిపిస్తుంది.

విద్యార్థి సంఘాల అల్టిమేటం

ఫీజు రీయింబర్స్‌మెంట్ , స్కాలర్ షిప్ బకాయిలు విడుదల చేయాలంటూపూర్తిగా బకాయిలు ఇచ్చేంతవరకూ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూనే ఉంటామని విద్యార్థి సంఘాలు అల్టిమేటం జారీ చేశాయి. రెండేళ్లుగా ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారని వారు మండిపడుతున్నారు. పాత భవనాలని ఉన్న భవనాలను కూల్చడం మీద, అవసరం లేకపోయినా కొత్తవి కట్టడం మీద ఉన్న దృష్టి తెలంగాణ భవిష్యత్ అయిన విద్యార్థుల మీద ఎందుకు లేదని వారు నిలదీస్తున్నారు. పనికి మాలిన వాటిపై అనవసరంగా నిధులు వృధా చేయకుండా విద్యార్థుల బకాయిలు చెల్లించాలని వారు కోరుతున్నారు. రేపు వాస్తు బాగోలేదనో.. పాతబడి మాసిపోయిందనో చార్మినార్ తోపాటు పలు కట్టడాలను కూల్చేస్తారా అని విద్యార్థి సంఘం నేతలు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాకే ఏదైనా చేయాలని కోరుతున్నారు.

**రూ.3,100 కోట్ల వరకు బకాయిలు**

తెలంగాణలో ఏటా సుమారు 12.5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ స్టూడెంట్లకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాల్సి ఉంటుంది. ఇందుకు రూ.2,400 కోట్లు అవసరమవుతాయి. 2019-20 అకడమిక్ ఇయర్ కు సంబంధించి ఇప్పటికీ రూ.800 కోట్లు బకాయిలు ఇవ్వాల్సి ఉంది. 2020-21 అకాడమిక్ ఇయర్ లో నైతే 2 వేల 300 కోట్లలో ఒక్క రూపాయిని ప్రభుత్వం చెల్లించలేదు. ఇదిలా ఉంటే అధికారులు స్టూడెంట్లకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ శాంక్షన్ చేసేస్తున్నారు. టోకెన్లు జారీ చేస్తున్నా అకౌంట్లలో మాత్రం డబ్బులు పడటం లేదు. మొత్తం రెండేండ్లకు కలిపి రూ.3,100 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని, అత్యధికంగా బీసీ సంక్షేమ శాఖలో ఉన్నాయని అధికారిక లెక్కలే చెబుతున్నాయి. తెలంగాణలో గులాబీ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏనాడు సకాలంలో ఫీజులు చెల్లించిన చరిత్ర లేదు. ఏటా స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెక్కిరిస్తూనే ఉన్నాయి.

**అర్థాంతరంగా ఆగుతున్న చదువులు**

మరోవైపు చదువులు అయిపోయినా కాలేజీ మేనేజ్‌మెంట్లు స్టూడెంట్లకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయి. బకాయిలు చెల్లిస్తేనే, సర్టిఫికెట్లు ఇస్తామని తిప్పుతున్నాయి. దీంతో డబ్బుల్లేక చాలామంది స్టూడెంట్ల పేరెంట్స్ అప్పులు చేసి చెల్లించి సర్టిఫికేట్లను తీసుకుంటున్న దాఖలాలు కోకొల్లలు. ఇక అప్పులు చేసే స్థోమత లేని వారు ఫీజులు చెల్లించలేక, సర్టిఫికెట్లు కాలేజీలోనే వదిలేసి తమ చదువులను అర్థాంతరంగా ఆపేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం నుంచి బకాయిలు రాక కాలేజీలు సైతం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయి. నిర్వహణ భారంతో దాదాపు 300 కాలేజీలు మూతబడినట్లు మేనేజ్‌మెంట్లు చెప్పటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. సర్కార్ సకాలంలో స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో అప్పులు తెచ్చి కాలేజీలు నడిపిస్తున్నామని, వడ్డీలు పెరిగిపోతున్నాయని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

# రేవంత్ అంతు చూస్తాం

మొదటిపేజీ తరువాయి

కేటీఆర్ అసెంబ్లీలో విపక్ష సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో పోటీని చూస్తే తనకు పాకిస్తాన్ క్రికెట్ టీమ్ గుర్తొస్తుందని అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్ష పార్టీపై రాష్ట్ర మంత్రి కేటీఆర్ సెటైర్లు వేశారు. క్రికెట్ టీమ్ లో 11 మంది ఆడతారు, అయితే వెనుకటికి పాకిస్తాన్ టీమ్ ఉండేది. అందులో కెప్టెన్ ఒకరు ఉంటారు, మిగతా వాళ్లంతా మాజీ కెప్టెన్లు అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో ఉండేది నలుగురు ఎమ్మెల్యేలు ఉంటారు. వీళ్లు నలుగురు కలిసి ఒకేచోట కూర్చుని పనిచేయలేరు. కానీ వీళ్లు నాలుగు కోట్ల మందిని పాలిస్తామని గొప్పలు చెబుతారని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నది నలుగురు కానీ పాక్ క్రికెట్ టీమ్ తరహాలోనే కాంగ్రెస్ నేతలు మొత్తం 10 మంది సీఎం అభ్యర్థులం అంటూ ఒకరిపై ఒకరు నెగ్గే ప్రయత్నం చేస్తుంటారని.. ఈ క్రమంలో తమ పరపతి పెంచుకునేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు, విమర్శలు చేస్తుంటారని కాంగ్రెస్ నేతలను అసెంబ్లీ సాక్షిగా ఏకిపారేశారు. వాళ్లంతా కలిసికట్టుగా ఉండి ప్రజల కోసం ఆలోచించడం మొదలుపెట్టాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధిని గుర్తించాలని సూచించారు.

**కాంగ్రెస్ పార్టీ చచ్చిపోయిన పాము - మంత్రి కేటీఆర్**

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయిందని, ఎక్స్ పైరీ దాటిపోయిన మెడిసిన్ అని చచ్చిపోయిన పాములాంటిదన్నారు మంత్రి కేటీఆర్. కాంగ్రెస్‌ను పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు కాంగ్రెస్ కోరలు తీసేశారని, కానీ వాళ్లు ఏదో ఊహించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పక్కింట్లో పెళ్లిఅయితే ఇంట్లో హడావుడిలాగ.. కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలను చూసి తెలంగాణలో ఆ పార్టీ నేతలు హంగామా చేస్తున్నారని చెప్పారు. కర్ణాటకలో ఏదో జరిగిందని చూసి, భట్టి, శ్రీధర్ రెడ్డి మరికొందరు నేతలు తమకు పదవులు అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. సీతక్క సీఎం అని ఒకాయన చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అయితే సీతక్క సీఎం ఏంది, ఇది పెద్ద జోక్ అన్నారని గుర్తుచేశారు. మూడు, నాలుగు నెలల్లో అధికారంలోకి వస్తారు కదా, ఆరోజు పదవులు తేల్చుకోవాలన్నారు.


కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయత 2004లోనే పోయిందన్నారు. రాష్ట్రం ఇస్తామని చెప్పి మోసం చేశారు కనుక ఆరోజే వీళ్ల అడ్రస్ గల్లంతయింది. అందుకే ప్రజలు వీళ్లను తోమి తోమి పక్కన కూర్చోబెట్టారు. ఎందుకంటే ఎన్నో వందల ప్రాణాలు పోయాయి అందుకు ఆ పార్టీనే కారణమని ఆరోపించారు. వీళ్లు మరోసారి ప్రజల విశ్వసనీయత పొందే అవకాశమే లేదంటూ కాంగ్రెస్ నేతలపై అసెంబ్లీలో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరికొన్ని నెలల్లో అధికారంలోకి వచ్చే వాళ్లైతే ఇప్పుడు మమ్మల్ని అనడం ఎందుకు, మీకు విషయం లేట్ గా తెలుస్తుందన్నారు. ఆ పార్టీలోనే ఐక్యత ఉండదని, వాళ్లు 4 కోట్ల మందిని పాలించడం అసాధ్యమన్నారు.



# హిందీని రుద్దితే సహించం

- వ్యతిరేకతను గుర్తించాలి
- బలవంతంగా రుద్దేందుకు బీజేపీ యత్నం
- తమిళనాడు సీఎం స్టాలిన్

**విశాలభారతి నేషనల్ బ్యూరో:** తమిళం, హిందీ భాషల వివాదం మళ్లీ మొదలైంది. ఎలాంటి వ్యతిరేకత లేకుండా చివరాఖరికి హిందీని స్వీకరించవలసిందేనని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పడాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే చీఫ్ ఎంకే స్టాలిన్ తప్పుబట్టారు. హిందీ పట్ల వ్యక్తమవుతున్న వ్యతిరేకతను గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1965నాటి హిందీ వ్యతిరేక ఆందోళనలను మళ్లీ రెచ్చగొట్టవద్దని హెచ్చరించారు. హిందీ మాట్లాడని రాష్ట్రాల్లో ఆ భాషను రుద్దేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. హిందీతో తాము బానిసలం కాబోమన్నారు. అధికార భాషపై పార్లమెంటరీ కమిటీ సమావేశంలో అమిత్ షా మాట్లాడుతూ, ఎలాంటి వ్యతిరేకత లేకుండా చివరాఖరికి హిందీని స్వీకరించవలసిందేనని చెప్పారు. ఈ ఆమోదం నెమ్మదిగా జరిగినప్పటికీ, ఎప్పటికైనా హిందీని అంగీకరించక తప్పదన్నారు. దీనిపై స్టాలిన్ స్పందిస్తూ విడుదల చేసిన ప్రకటనలో, హిందీకి ఆమోదం లభించడం కోసం అమిత్ షా దుస్సాహసానికి ఒడిగడుతున్నారన్నారు. హిందీ మాట్లాడనివారిని తమ ఆధిపత్యం క్రిందకు వచ్చేలా చేయడానికి జరుగుతున్న దారుణమైన ప్రయత్నమని ఆరోపించారు. హిందీ ఆధిపత్యాన్ని, దానిని రుద్దడాన్ని తమిళనాడు తిరస్కరిస్తుందని స్పష్టం చేశారు. మన భాష, వారసత్వం మనల్ని నిర్వచిస్తాయన్నారు. హిందీతో తాము బానిసలం కాబోమని తెలిపారు. కర్ణాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో హిందీనిa రుద్దడానికి వ్యతిరేకంగా ఎలాంటి వ్యతిరేకత వ్యక్తమవుతోందో గుర్తించాలని అమిత్ షాను కోరారు.




# చేనేతపై జిఎస్టిని తొలగించాలి

- ఆగస్టు 7న చలో ఢిల్లీ కార్యక్రమం
- పద్మశాలి సంఘం,చేనేత కార్మిక సంఘం నాయకులు పార్టీలకతీతంగా మద్దతు తెలపాలి
- పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు ఇడెం శ్రీనివాస్

**రామన్నపేట,విశాలభారతి:** చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని వెంటనే తొలగించాలని రామన్నపేట పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు ఇడెం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జాతీయ చేనేత దినోత్సవం ను పురస్కరించుకొని ఆగస్టు 7న ఢిల్లీలో చేనేత పై జీఎస్టీని తొలగించాలని డిమాండ్ చేస్తూ ఎర్రకోట నుండి రాజ్ ఘాట్ వరకు చేనేత మార్చ్ ను నిర్వహించి ,అఖిలభారత పద్మశాలీ సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు, చైర్మన్ ఎర్ర మాద వెంకన్న ఆధ్వర్యంలో 200 మంది పార్లమెంటు సభ్యులతో సంతకాలతో రూపొందించిన వినతి పత్రమును ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చేనేతపై జిఎస్టిని తొలగించాలని మద్దతు తెలిపే పార్లమెంటు సభ్యులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఢిల్లీలో నిర్వహించే చేనేత మార్చ్ కార్యక్రమమునకు విజయవంతం చేయడానికి గాను యాదాద్రి భువనగిరి జిల్లా నుండి 40 మంది చేనేత కార్మికులను ఇడెం శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో విమాన మార్గం ద్వారా ఢిల్లీకి తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ రద్దు కోసం జరిగే పోరాటానికి పద్మశాలి సంఘం,చేనేత కార్మిక సంఘం నాయకులు పార్టీలకతీతంగా మద్దతు తెలుపాలని కోరారు.






# అధైర్య పడకండి అండగా ఉంటాం

- వరద బాధితులకు అండగా కాంగ్రెస్ పార్టీ
- నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన డాక్టర్ చందా సంతోష్ కుమార్

**కరకగూడెం, విశాల భారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక నియోజకవర్గం, కరకగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో మోతే,నర్సంపేట కాలనీ, వెంకట్రాంపురం, రఘునాథపాలెం గ్రామలలో టీపీసీసి సభ్యులు డాక్టర్ చందా సంతోష్ కుమార్ వర్షాల వలన వరదలు వచ్చి దెబ్బ తిన్న వరద బాధిత 60 కుటుంబాలను పరామర్శించి, వారికి బియ్యం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేసారు. అనంతరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో అగ్రనేత బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ పై సూరత్ కోర్టు వేసిన అనర్హత వేటును సుప్రీంకోర్టు స్టే విధించడంపై కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వర్షాల వలన వరదలు వచ్చి ఇల్లులు కోల్పోయి, వ్యవసాయ పొలాలు కోతకు గురై ఇసుక మేటలు వేసి చాలామంది తీవ్రంగా నష్టపోయారని అన్నారు.ఎవరు అధైర్య పడవద్దని మీకు కాంగ్రెస్ పార్టీ తరపున మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.దమ్మున్న నాయకుడని చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఇప్పటివరకు ఈ బాధితులను కనీసం పరామర్శించే స్థితిలో కూడా లేరన్నారు. నష్టపోయినటువంటి వరద బాధిత కుటుంబాలకు,రైతులకు మరియు మరణించిన మృతుల కుటుంబాలకు నష్టపరిహారం వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
అదేవిధంగా బావిభారత ప్రధాని రాహుల్ గాంధీ పై సూరత్ కోర్టు వేసిన అనర్హత వేటును సుప్రీం కోర్టు స్టే విధించడం పై సంతోషంగా ఉందని, ఎప్పుడైనా ప్రజాస్వామ్యంలో సత్యమే గెలుస్తుందని, మోడీ నియంత పరిపాలనకు భారతదేశంలో చోటు లేదని వారు వ్యాఖ్యానించారు.అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నటువంటి నియంత పాలనను ప్రజలు గమనిస్తున్నారని వారే తగిన బుద్ధి చెప్తారని అలాగే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు..
ఈ కార్యక్రమంలో పినపాక నియోజక వర్గ కో ఆర్డినేటర్, కాటిబోయిన. నాగేశ్వరరావు ,నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్, బీరం.సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు, గాదె.కేశవరెడ్డి ,సర్పంచ్ల సంగం జిల్లా అధ్యక్షులు, బట్టుపల్లి.సర్పంచ్ తోలెం. నాగేశ్వరరావు,నియోజక వర్గ నాయకులు, కణితి. క్రిష్ణ ,నియోజక వర్గ యూత్ సెక్రెటరి,మిట్టపల్లి. నితిన్ ,పినపాక మండల అధ్యక్షులు, గొడిషాల. రామనాథం ,మణుగూరు మండల అధ్యక్షులు, పీరినాకి.నవీన్, తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

**ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్**

**మహబూబాబాద్, విశాలభారతి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని శనివారం కేసముద్రం మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఎదుట లంచ్ బాక్స్ తో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్యప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయకుండా విద్యార్థులను మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి 5000 కోట్ల స్కాలర్షిప్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులు మధ్యాహ్న భోజనం సమయానికి భోజనం అందకపోవడం వలన మధ్యాహ్నం పస్తులు ఉంటున్నారని అవేదన చెందారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హామీలు ఇవ్వడమే తప్ప అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. తక్షణమే మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని లేనియెడల దశల వారిగా ఆందోళన కార్యక్రమంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సింహాద్రి, మండల నాయకులు చరణ్, రాజేష్, వినయ్, లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలో పర్యటించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదగిరి గౌడ్

**మణుగూరు,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదేశాల మేరకు శుక్రవారం బాపనకుంట గ్రామాన్ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ సందర్శించారు. వారు స్థానికంగా ఉన్న సమస్యల గురించి తెలుసుకున్నారు. బాపన కుంటలో మహిళలు ప్రతి ఏడాది వినాయక చవితి, బతుకమ్మ పండుగలు జరుపుకోవడానికి గాను ఏర్పాటు చేసుకున్నటువంటి స్థలాన్ని మునిసిపల్ పారిశుధ్య సిబ్బంది చేత బాగు చేయించాలని, అలాగే సైడ్ డ్రైనేజీలను కూడా బాగు చేయించాల్సిందిగా బాపన కుంట మహిళలు కోరారు.ఈ విషయంపై వెంటనే స్పందించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ తక్షణమే మణుగూరు మున్సిపల్ కమిషనర్ కి సమాచారం అందించి ఈ సమస్యను పరిష్కరించాల్సిందిగా వారికి తెలియజేశారు. తక్షణమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ హామీ ఇచ్చారు.ఈ విషయంపై బాపనగుంట స్థానిక మహిళలు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళపల్లి యాదగిరి గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారించాలి

**దేవరుప్పుల,విశాలభారతి:** మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరవధిక సమ్మె 31 వ రోజుకు చేరుకుంది. అందులో భాగంగానే శనివారం సీఐటీయూ దేవరుప్పుల మండల ప్రధాన కార్యదర్శి సంఘీ కరుణాకర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా సంఘీభావం తెలిపిన దేవరుప్పుల మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో దేవరుప్పుల భవన నిర్మాణ సంఘం మండల అధ్యక్షుడు మొలుగూరి సోమన్న,ఇన్చార్జి బలువుల శ్రీనివాస్, సలహాదారుడు అయ్యవారి రామన్న,ప్రధాన కార్యదర్శి శోభన్ బాబు,సభ్యులు వేల్పులఐలయ్య, నర్సయ్య,శేఖర్,చంద్రయ్య,చింత శీను,లింగాల యాదగిరి,గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.



## అంగడికి స్థలం కేటాయించాలి

- అంగడి అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలి.
- జి.ఎం.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య.

**మహబూబాబాద్,విశాలభారతి:** నర్సింహుల పేట అంగడికి మండల కేంద్రంలో ప్రత్యేక స్థలం కేటాయించాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య అన్నారు. అభివృద్ధికి గ్రామపంచాయతీ ప్రత్యేక నిధులు కేటాయించి అంగడిలోని నీటి గుంతలు పూడ్చి గొర్రెల కాపరులు వ్యాపారులకు త్రాగునీరు, మూత్ర శాలలు,మరుగుదొడ్లు, విశ్రాంతి కోసం రేకుల షెడ్లు, జీవాలకు నీటితొట్లు,వాహనాల కోసం పక్క ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. శనివారం నాడు జి.ఎం.పి.ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా ప్రతినిధి బృందం నర్సింహులపేట అంగడిని సందర్శించి గొర్రెల మేకల పెంపకందారులు,చిరు వ్యాపారులను అంగట్లోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ.జిల్లాలో అంగళ్లను రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ నిర్లక్ష్యం చేయడం వల్ల ఆదరణ కరువై అనేక అంగళ్లు మూతపడు న్నాయని అన్నారు. నర్సింహులపేట అంగడి కోసం స్థానిక పంచాయతీ పాలకవర్గం సరైన స్థలం కేటాయించక పోవటం వల్ల అంగడి అభివృద్ధికి నోచుకోవటం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. రోడ్డు పైనే అంగడి నిర్వహించడం వల్ల వాహనదారులకు అసౌకర్యంగా ఉందని అన్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు బూరుధామయంగా మారిందిని విమర్శించారు.ప్రతి శనివారం నిర్వహించే ఈ అంగడికి సీజనులో చుట్టూ ఉన్న గ్రామాల నుండి గొర్రెల,మేకల పెంపకందారులతో పాటు కూరగాయలు,ఇతర చిరు వ్యాపారులు వందల మంది వచ్చి వెళ్తుంటారని,ముఖ్యంగా మహిళలకు కనీస సౌకర్యాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంగడి ద్వారా స్థానిక గ్రామ పంచాయతీకి ప్రతి ఏటా సుమారు 14 లక్షల రూపాయల ఆదాయం వస్తుండగా అంగడి అభివృద్ధికి నిధులు కేటాయించి సౌకర్యాలు కల్పించేందుకు పాలకవర్గం ముందుకు రాకపోవడం విచారకరం అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అంగళ్ల అభివృద్ధికై నిధులు కేటాయించాలని,సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వానికి జి.ఎం.పి.ఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నివేదిక అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జి.ఎం.పి.ఎస్ జిల్లా నాయకులు భారీ లింగయ్య,కొంపల్లి నరేష్,గొర్రెల మేకల కొనుగోలుదారులు మరికొంతమంది పాల్గొన్నారు

## గిరిజనుల హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

**సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా నాయకులు లావుడియా అనిల్ చౌహాన్**



**జనగామ,విశాలభారతి:** జనగామ టౌన్ లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా సేవలాల్ విద్యార్థి సేన జిల్లా నాయకులు లావుడియా అనిల్ చౌహాన్ ముఖ్య అతిథులుగా సమావేశానికి రమేష్ నాయక్ అధ్యక్షత వహించగా అనిల్ చౌహాన్ మాట్లాడుతూ"తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు పది సంవత్సరాల కాలం గడుస్తున్నా కూడా ఇప్పటివరకు గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం సిగ్గుచేయడమే ఆయన అన్నారు. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ పెంచుతామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు శోచనయంగా వ్యవహరించడం జరుగుతుంది. అలాగే గిరిజనులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పటివరకు అందించకపోవడం, గిరిజన బందు ఏర్పాటు చేస్తామని, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఏటూరునాగారంలో శంకుస్థాపన చేసి అలానే వదిలిపెట్టడం జరిగింది, ప్రతి జిల్లాలో మైదాన ప్రాంత ఐటీడీఏలను తక్షణమే ఏర్పాటు చేయాలి గత ఐదు సంవత్సరాల నుండి సెలవు దినంగా ప్రకటించాలని పోరాటాలు చేస్తున్న కూడా సెలవు దినంగా ప్రకటించకపోవడం అవుతుంది అని ఆయన ఘాటుగా విమర్శించడం జరిగింది. తక్షణమే గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయక్ సిద్ధూ సంతోష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం నుండి ప్రారంభం కానున్న ఆర్టీసీ బస్ సర్వీసులు

**మహబూబాబాద్ టు ఖమ్మం వయా గార్ల**



**మహబూబాబాద్ ,విశాలభారతి:** మహబూబాబాద్ నుండి వయా బయ్యారం గార్ల డోర్నకల్ అమ్మపాలెం మీదుగా ఖమ్మం వరకు ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభించడం పట్ల తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది విశ్వ జంపాల హర్షం వ్యక్తం చేస్తూ, టి.ఎస్.ఆర్.టి.సి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండి విసి సజ్జనార్, వరంగల్ ఆర్ఎం, మహబూబాబాద్ డిఎంకి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా అనేక రకాలుగా చేసిన విజ్ఞప్తుల ఫలితంగా టీఎస్ ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులను గుర్తించి నూతన బస్సు సౌకర్యాలు కల్పించడం, గత సర్వీసులను పునరుద్ధరిస్తున్నట్లు మహబూబాబాద్ డిపో మేనేజర్ మీడియాకు ప్రకటన జారీ చేయడం హర్షినియమని విశ్వ అన్నారు. ఈ బస్సు సౌకర్యాలతో గార్ల బయ్యారం డోర్నకల్ మండలాలకు చెందిన ప్రజలకు అత్యంత ఉపయోగకరంగా ఉంటుందన్నారు.




## అధిష్టానం ఆదేశిస్తే ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తా

**మాజీ సర్పంచ్ మూడ్ కృష్ణ ప్రసాద్ నాయక్**

**మహబూబాబాద్,విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా పోటీ చేస్తానని ఆ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మూడ్ కృష్ణ ప్రసాద్ నాయక్ శనివారం గార్ల మండల కేంద్రం నండి ఒక ప్రకటనలో తెలిపారు. బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను నియోజకవర్గ పరిధిలోని క్షేత్రస్థాయి వరకు ఇంటింటా విస్తృతంగా శ్రేణులతో పాటు పర్యటించి ప్రజానీకానికి చేరవేస్తానన్నారు.భారత రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో పెరిగిపోతున్న సంక్షోభాన్ని నివారించేందుకు అప్పుల ఊబిలో చిక్కుకోకుండా రైతులను రక్షించేందుకు ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని కొనసాగిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎకరానికి రూ.ఎనిమిది వేల పంట పెట్టుబడి సహాయం చేస్తుందన్నారు. లక్ష రూపాయల లోపు పంట రుణాలు మాఫీ చేస్తూ రైతు సంక్షేమ ప్రభుత్వంగా నిబద్ధతను బిఆర్ఎస్ ప్రభుత్వం చాటుకుందన్నారు. తన అనుభవాలను వివరిస్తూ ఉన్నత స్థాయి విద్యను అర్జించి, ఉపాధ్యాయ శిక్షణను పూర్తి చేశానని తెలిపారు. 1994లో ఖమ్మం జిల్లాలో వామపక్ష విద్యార్థి సంఘానికి నాయకత్వం వహించి విద్యారంగ సంక్షేమానికి కృషి చేశానని, 1998లో వీఆర్వోగా, పని చేశానని తెలిపారు. 2001లో వీఆర్వో పదవికి రాజీనామా చేసి రాజకీయ ప్రవేశం చేసి పండితాపురం ( కొమ్మనపల్లి) ప్రజాభిమానం చూరగొని సర్పంచ్ పదవి చేపట్టి అభివృద్ధి విషయంలో అహర్నిశలు కృషి చేశానని కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. 2006లో జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేశానని, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులుగా, క్రమంగా ఒదుగుతూ, ఎదిగి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తన సేవలను విస్తృత పరిచానని మూడ్ కృష్ణ ప్రసాద్ నాయక్ వివరించారు. రెండు పర్యాయాలు నియోజకవర్గ అభ్యర్థిగా యత్నించానని, 2014లో తెలంగాణ రాష్ట్ర సమితిలో అరంగేట్రం చేశానని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తానని. అధిష్టానం ఆదేశాల మేరకు పని చేస్తానని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.



## యాదవ గర్జన సభకు యాదవులు అధిక సంఖ్యలో తరలండి

**దేవరుప్పుల,విశాలభారతి:** హైదరాబాద్ లో ఆగస్టు 08 న ఇందిరా పార్క్ వద్ద జరుగబోయే యాదవ గర్జన సభ కోసం యాదవులు అధిక సంఖ్యలో తరలిరావాలని,యాదవ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిస్తూ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం యాదవ హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బైకాని ఐలేష్ యాదవ్ ల ఆధ్వర్యంలో దేవరుప్పుల మండల అధ్యక్షులుగా తోటకూరి వెంకన్న యాదవ్ ను నియమిస్తూ ఆర్డర్ కాపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో పులిగిల్ల వెంకన్న యాదవ్,రాసాల బయ్యాలు యాదవ్, కాసాని వినయ్, లొడంగి అశోక్, తోటకూరి సందీప్, సంతోష్, కొండయ్య, నిలారపు వెంకన్న యాదవ్, తదతరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**మణుగూరు, విశాలభారతి:** లయన్స్ క్లబ్ మణుగూరు ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ గాజుల పూర్ణ చందర్ రావు అధ్యక్షతన,హైదరబాద్ ఏ.వి.ఎస్ హాస్పిటల్స్ వారిచే వేరికొస్ వేయిన్స్ (సిరలు ఉబ్బడం) రుగ్మతలు గల వారికి ప్రముఖ డాక్టర్ కోటేశ్వరరావు హాస్పిటల్ వద్ద ఉచిత వైద్య శిబిరం శుక్రవారం నాడు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నూతనంగా విచ్చేసిన సి ఐ రాజేష్ కుమార్ కి పుష్పగుచ్చం ఇచ్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ గాజుల కోటేశ్వరరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అద్యక్షులు వాసవీ క్లబ్ గవర్నర్ దోసపాటి.వెంకటేశ్వర రావు, డాక్టర్ గణేష్ మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్స్ సేవలు మారుమూల ప్రాంతాల ప్రజలకు అందించడం అభినందనీయం అని అన్నారు. అల్సర్ ,బోదకాలు, నరాల బలహీనత, నరాల వ్యవస్థ నలిగి పోవడం మొదలగు వ్యాధులకు పరీక్షలు నిర్వహించ తలపెట్టిన లయన్స్ క్లబ్ సభ్యులు అందరికీ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్ పర్సన్ గాజుల రమేష్ కుమార్, జోన్ చైర్మన్ వన్నెం కృష్ణ మోహన్,వైస్ చైర్మన్ భూక్యా.ప్రసాద్ ,అశ్వా పురం కళాశాల ప్రిన్సిపాల్ సత్య ప్రకాష్, ముత్తంశెట్టి నాగేశ్వర రావు, డాక్టర్ బాల కృష్ణ, బేతంచర్ల వెంకటేశ్వర రావు,అడబాల నాగేశ్వరరావు,పాస్ట్ జోన్ చైర్మన్ దుస్సా.సమ్మయ్య, శ్రీనివాస్ , రాంబాబు తదితరులు పాల్గొన్నారు .

## ముంపు బాధితులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలి

**నూతన తహశీల్దార్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేత**



**మణుగూరు,విశాలభారతి:** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మల్లెపల్లి చెరువు ముంపు బాధ్యత కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ శనివారం నాడు ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో మణుగూరు తహశీల్దార్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శ్రీనివాస్ కి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని మల్లేపల్లి చెరువు బ్యాక్ వాటర్ ముంపు ప్రాంత బాధిత కుటుంబాలు ప్రతి వర్షాకాలం చెరువు నిండినప్పుడల్లా విష సర్పాలతో,దోమలతో సహజీవనం చేయాల్సి వస్తోందని అన్నారు. చెరువు ముంపు బాధిత కుటుంబాలకు ప్రత్యేక ఇళ్ల స్థలాలు కేటాయించాలని డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. అలాగే మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో అనేక ప్రాంతాలు వరద ముంపునకు గురవుతున్నాయని ప్రభుత్వం స్పందించి ముంపు నివారణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ సమస్యలపై అధ్యయనం చేసి పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఏ మంగీలాల్, వి శంకర్ నాయక్, ఉప్పల శివరామకృష్ణ, కడారి వీర్రాజు, నామాల రామకృష్ణ, తూము వెంకటేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**హాజరైన ప్రజాప్రతినిధులు**

**పటాన్ చెరు,విశాలభారతి:** అమీన్ పూర్ మున్సిపల్, మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 11 లక్షల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు శనివారం పంపిణి చేశారు. అమీన్ పూర్ తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్ పూర్ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఎంపీపీ దేవానందం, చేతుల మీదుగా అందజేశారు. నిరుపేదలకు ఆడపిల్లల వివాహం భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశ పెట్టారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ తహసిల్దార్ దశరథ్, గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ 'డబుల్' మోసం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి**


**పటాన్ చెరు,విశాలభారతి:**డబుల్ బెడ్ రూమ్ పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి విమర్శించారు. పార్టీ పిలుపు మేరకు శనివారం భారతి నగర్ డివిజన్ లో గోదావరి అంజిరెడ్డి గడపగడప తిరుగుతూ గతంలో డబల్ బెడ్రూమ్ ఇండ్ల కోసం దరకాస్తు చేసుకున్న వాళ్లకి కేటాయించారా లేదా అని తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చి బీఆర్ఎస్ ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు. డబుల్ బెడ్రూమ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇళ్లు కేటాయించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించే వరకు పేదల తరపున బిజెపి పార్టీ పోరాటం చేస్తుందని శ్రీమతి గోదావరి అంజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు నందా రెడ్డ, లక్ష్మణ్ గౌడ్, నాగేశ్వరరావు, తెల్లాపూర్ బిజెపి నాయకులు సురేందర్, భారతినగర్ డివిజన్ ఉపాధ్యక్షురాలు గీత, రామచంద్రపురం డివిజన్ మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ, బసమ్మ, కటికే లక్ష్మణ్, శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, జి.మల్లేష్, అంతయ్య, కటిక శ్రీను, పి. మల్లేష్, సత్యనారాయణ, ప్రసాద్, పి.రాజు, రాంబాబు, రవి నాయక్, సుబ్రహ్మణ్యం, రాములు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## సత్తన్నను సన్మానించిన చంద్రారెడ్డి

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** ఇటీవల తెలంగాణ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ ను ఎం ఎల్ సి గా ప్రతిపాదించినందుకు సత్తన్న స్వగృహంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ చంద్రారెడ్డి సాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. సత్తన్నకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, బిఆర్ టి యు నాయకులు వరప్రసాద్ రెడ్డి, మహేష్ యాదవ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన బాల్ రెడ్డి

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బిసి కాలనీలో నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం స్లాబుకి జిన్నారం మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి, మాజీ ఎం పిపి కోలన్ రవీందర్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భరత్ చారి, విటల్ చారి, సంతోష్, నాగరాజు, లడ్డు పాల్గొన్నారు.

# దళితబంధు గులాబీలకేనా..

- అర్హులైన దళితులందరికీ ఇవ్వాలి
- కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్
- గుమ్మడిదలలో కాంగ్రెస్ ధర్నా, కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**పటాన్ చెరు-విశాలభారతి**






అర్హులైన దళితులకు కాకుండా, దళిత బంధు పథకం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకే దక్కుతున్నదని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. గుమ్మడిదల మండలంలో 1285 దళిత కుటుంబాలు ఉండగా, పార్టీ నాయకులు, అనుచరులకు చెందిన 163 కుటుంబాలకు మాత్రమే దళిత బంధు ఇచ్చారని తెలిపారు. ప్రతీ దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ అధికారంలో గుమ్మడిదల చౌరస్తాలో ధర్నా చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకో కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గుమ్మడిదల మండలంలో ఉన్న 1285 కుటుంబాలకు దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ దళిత ద్రోహి అని అన్నారు. మండలంలో 1285 కుటుంబాలు ఉంటే బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అనుచరులకు చెందిన 163 కుటుంబాలకే దళిత బంధు ఇవ్వడం సమంజసం కాదన్నారు. అర్హులైన దళితులందరికీ దళిత బంధు ఇచ్చేవరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పోలీసులు కాట శ్రీనివాస్ గౌడ్ ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రెసిడెంట్స్ నర్సింగ్ రావు, వడ్డె కృష్ణ, ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు వీరారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, సర్పంచ్ నీలమ్మ, జనరల్ సెక్రటరీ నరసింహారెడ్డి, సంగారెడ్డి జిల్లా మైనారిటీ ఛైర్మెన్ హబీబ్ జానీ, సంగారెడ్డి జిల్లా ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ యాదగిరి, పటాన్ చెరు ఎస్సి సెల్ ప్రెసిడెంట్ మహేష్, పెంట రెడ్డి, జయశంకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరేష్ యాదవ్, గుమ్మడిదల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బిక్షపతి, కిష్టా గౌడ్, శంకర్, వినోద్, సుధాకర్, రమేష్, నర్సింగ్, శేఖర్, మల్లేష్, శివకుమార్, పటాన్ చెరు నియోజకవర్గ మండల్ ప్రెసిడెంట్స్, మున్సిపాలిటీ ప్రెసిడెంట్స్, టౌన్ ప్రెసిడెంట్స్, గుమ్మడిదల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, కె.ఎస్.జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## చెక్కులు పంపిణీ చేసిన చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు సీఎం సహాయనిధి చెక్కులను బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి కమీషనర్ సంగారెడ్డితో కలిసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అందించిన వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కె సి ఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీధర్, మేనేజర్ నిర్మలారెడ్డి, కౌన్సిలర్లు వి చంద్రారెడ్డి, గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి, వి వేణు పాల్ రెడ్డి, బీరప్ప యాదవ్, చంద్రయ్య, వి ఆర్ ఏ సత్యనారాయణ, కె జయమ్మ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందజేసిన కార్పొరేటర్ పుష్ప నగేష్

**పటాన్ చెరు,విశాలభారతి:** రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ శనివారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. పట్టణంలోని వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులతో కలిసి ఆమె చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్ప నగేష్ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం వరం లాంటిదని చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి నిరుపేద కుటుంబంలో ఆడపిల్ల వివాహాల కోసం కల్యాణ లక్ష్మి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ అధికారి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్, బల్ల నర్సింగ్, గడ్డం కుమార్, దాస్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## టి యు ఎన్ టి ఈ ఏ జనరల్ బాడీ సమావేశం

**ఓయూ,విశాల భారతి:** తెలంగాణ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం శనివారం ఉస్మానియా యూనివర్సిటీలోని డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఆడిటోరియంలో జరిగింది. ఈ సమావేశానికి ఓయూ రిజిస్టర్ పీ లక్ష్మీనారాయణ, ఏ ఐ యు ఈ సి సెక్రటరీ జనరల్ అంజన్ కుమార్, జ్ఞానేశ్వర్ హాజరై మాట్లాడారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల పైన విశ్వవిద్యాలయాలు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పైన వివరించి మాట్లాడారు. నూతన విద్యా విధానం అమలు చేయడం వల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలు ఉద్యోగ సంఘాల పాత్ర ఉద్యోగులను చైతన్యం చేయడం ఐక్య కార్యచరణ రూపొందించడానికి సన్నాహాలు చేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు. పాత పెన్షన్ స్కీమ్ అమలు చేయడం కోసం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగం రెగ్యులర్ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో 6% కేటాయించాలని కోరారు. యూనివర్సిటీలలో ఉన్న బోధన బోధనేతర ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను కాపాడుకోవాలని కోరారు. జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు చేయాలని నవంబర్ నెలలో న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదానం, జంతర్మంతర్ వద్ద భారీ స్థాయిలో ప్రదర్శన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పుల్ల శ్రీనివాస్, అమృతారెడ్డి, మహిపాల్ రెడ్డి, మహేష్ గౌడ్, శివశంకర్, శ్రీనివాస్ యాదవ్, తిరుపతి, యాదగిరి, సాయిగౌడ్ ,అక్బర్ బైగ్, నాగరాజు, విజయ్ కుమార్, శంకరయ్య, బిక్షపతి, భీమయ్య, అశోక్, రవి, రాకేష్ తదితరులు తోపాటు 14 యూనివర్సిటీల నుండి సుమారు 80 మంది నాయకులు పాల్గొన్నారు.

## బోనాల పండుగశుభాకాంక్షలు



**బోడుప్పల్,విశాలభారతి:**కార్పొరేటర్ భూక్య సుమన్బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు నిర్వహించుకుంటున్న బోనాల పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలను కోరుతూ, బోడుప్పల్ ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ప్రత్యేకంగా తెలియజేశారు.



## ఎక్సైజ్ అధికారిని సన్మానించిన కొండాపురం గౌడ సంఘం సభ్యులు

**రాయపర్తివిశాల భారతి:** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూపని రాయపర్తి మండలం కొండాపురం గౌడ సంఘ సభ్యులు సన్మానించారు అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద గౌడు బత్తిని ఎల్లగౌడ్,మెంబర్లు జక్కుల కుమారస్వామి, మేడి యాకయ్య, కక్కర్ల పుల్లయ్య, కోల రమేష్,కక్కెర్ల పాపయ్య ,మేడి కుమార స్వామి,బొమ్మ గాని రవి,దొనగాని వెంకన్న,దొమ్మటి సంపత్,పెదగొని సంతోష్ లు పాల్గొన్నారు.




## ప్రవేట్ యూనివర్సిటీలను అడ్డుకోవడంలో ప్రభుత్వం విఫలం

**తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పీజీ మేనేజ్మెంట్ అసోసియేషన్ జేఏసీ కన్వీనర్ గౌరీ సతీష్.**

**ముషీరాబాద్,విశాల భారతి:** పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేటు యూనివర్సిటీలను అడ్డుకోవడంలో ప్రభుత్వం విఫలం చెందిందని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పీజీ మేనేజ్మెంట్ అసోసియేషన్ జేఏసీ కన్వీనర్ గౌరీ సతీష్ విమర్శించారు శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరి సతీష్‌హాజరై మాట్లాడుతూ పాస్ గ్యారంటీ పేరుతో నాణ్యత ప్రమాణాలు లేకుండా సర్టిఫికెట్లను ఇస్తూ ఫీజుల దోపిడి చేస్తున్న ప్రైవేటు యూనివర్సిటీలపై నియంత్రణ లేక లేకుండా పోయిందని విమర్శించారు. సెల్ఫ్ గా పరీక్షలు పెట్టుకొని పాస్ చేయడం వల్ల విద్యార్థులకు సబ్జెక్టు పై అవగాహన లేకుండా పోతుందన్నారు. గుర్తింపు పొందిన యూనివర్సిటీల నుంచి ఒక ప్రొఫెసర్ మాత్రమే పర్యవేక్షణ వెళ్లడం వల్ల అవినీతి అక్రమాలకు తావిస్తుందన్నారు. బలహీన వర్గాల వారిని ఉన్నత విద్యకు దూరం చేసేందుకు ప్రైవేట్ యూనివర్సిటీలు వచ్చాయని విమర్శించారు. ఈ యూనివర్సిటీలో రిజర్వేషన్లు ఉండకపోవడం విచార కర్ణమన్నారు. దీనివల్ల రెగ్యులర్ విద్యను పూర్తి చేసే వారి సంఖ్య 30 నుండి 40% తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 96 కళాశాలలో దోస్త్ ఫోర్టల్ లేకుండా హైకోర్టు అనుమతి తీసుకుని అడ్మిషన్లు కొనసాగిస్తున్నారని ఈ అడ్మిషన్ ప్రక్రియలో హైకోర్టు నిబంధనలను కూడా పాటించడం లేదన్నారు. రెండున్నర సంవత్సరాల నుంచి 4850 వేల కోట్ల రూపాయల బకాయిలు ట్యూషన్ ఫీజుతో ఉన్నాయని వీటిని త్వరగా ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో అసోసియేషన్ ప్రతినిధులు చంద్రయ్య, బాలకృష్ణారెడ్డి, ప్రకాష్, విష్ణు వర్ధన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### శాలిగౌరారం మండల తహసిల్దార్‌ను కలిసిన
## ఎంపిటిసి నోముల జనార్ధన్



**శాలిగౌరారం,విశాలభారతి:** శాలిగౌరారం మండల నూతన తహసిల్దార్ గా పాల్ సింగ్ బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా పాల్ సింగ్ ను కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ నోముల జనార్ధన్ ,పిఎసిఎస్ డైరెక్టర్ నోముల రవి శనివారం తహసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల వ్యాప్తంగా రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని భూ సమస్యలను పరిష్కరించడంలో పార్టీలకతీతంగా చట్టబద్ధంగా ముందుకు వెళ్లాలని రైతం గానికి ,ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.





# చెక్ డ్యాంల వల్ల రైతులకు చాలా నష్టం వాటిల్లింది

- నష్ట పరిహారం చెల్లించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు
- కాంగ్రెస్ నేత ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి

**బాల్కొండ,విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారం చెల్లించకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం భీమ్‌గల్ మండలంలో భీమ్‌గల్,బెజ్జోరా,గోన్ గొప్పుల చెక్ డ్యాంలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చెక్ డ్యాంల వల్ల రైతులకు చాలా నష్టం వాటిల్లిందని అన్నారు.రైతులు చెక్ డ్యాంల వల్ల తమ భూములు నష్టపోయి బాధపడుతుంటే మంత్రి ప్రశాంత్ రెడ్డి అసలు నష్టమే జరగలేదని అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ప్రజలకు తప్పులు చెపుతున్నారని ఆరోపించారు. చెక్ డ్యాంలు ప్రారంభించినప్పుడు పూలు చల్లి ఫోటో షూట్ చేసిన మంత్రి,ఇప్పుడు తనతో పాటు ఈ డ్యాంల వద్దకు వచ్చి ఫోటోలు దిగాలని అన్నారు.మంత్రి ప్రతి పనిలో కమిషన్లు ఆశిస్తారని ఆ దురాశనే ఇప్పుడు రైతుల పొట్టకొట్టిందని దుయ్యబట్టారు.తక్షణమే నాశిరకం చెక్ డ్యాంల వల్ల భూమి కోల్పోయిన రైతులకు 50 లక్షల నష్టపరిహారం చెల్లించి,ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు.పంటలు కోల్పోయిన రైతులకు ఎకరానికి 30 వేల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ తరపున సునీల్ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోదిరే స్వామి,పట్టణ అధ్యక్షుడు జెజె నర్సయ్య, అనంతరావు,కుంట రమేష్, వాక మహేష్,భోజ గౌడ్,ముసవీర్,జీవన్,గోపాల్ నాయక్, కొరడి రాజ్, కల్పన,చిన్న రెడ్డి,అవినాష్, అశోక్,రాజు, సాదుల్లా,చరణ్,లింబాద్రి,రంజిత్, సురేష్, సేవాలాల్,రవి,కన్న,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.



## శిల్పారామంలో కట్టుకున్న భరతనాట్య ప్రదర్శన

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్ లోని శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం భరతనాట్య వృత్తి ప్రదర్శనలు చూపరులను ఎంతగానో అలరించాయి. బెంగళూరు నుండి విచ్చేసిన ప్రముఖ కళాకారిణి అర్చన తన భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి ,గణేశ స్తుతి, దేవీస్తుతి,దేవర్నామ, అన్నమాచార్య కృతి అంశాలను ప్రదర్శించారు. హైదరాబాద్ లో ప్రముఖ భరతనాట్య కళాకారిణి శ్రీవిద్య అనిష్ తన భరతనాట్య ప్రదర్శనలో శ్రీవిఘ్న రాజం భజే, శ్రీ అర్ధనారీశ్వరం, దేవర్నామ, తిల్లానా అంశాలను ప్రదర్శించి మెప్పించారు.



# ముందస్తు అరెస్టులు రాజ్యాంగ విరుద్ధం

**శామ్యూల్ కార్తీక్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు జరిగిన ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం కేసీఆర్ ప్రభుత్వం,అసమర్థ పాలన నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కార్తీక్ విమర్శించారు. శనివారం చందానగర్ పోలీసులు,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సౌందర్ రాజన్,సూర్య రాథోడ్, కార్యకర్తలను ముందస్తు చర్యల్లో భాగంగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా శ్యమ్యూల్ కార్తీక్ మాట్లాడుతూ. అసెంబ్లీ సమావేశాలు మొదలైన రోజు నుండి వరుసగా రెండో రోజు కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలను, ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని రాజ్యాంగ హక్కులను కాలరాయడమేమన్నారు. అరెస్టులు,నిర్బంధాలతో ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కి ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామంటూ సీఎం కేసీఆర్ గవర్నర్ తమిళసై ఇద్దరు కార్మికులను మోసం చేస్తున్నారని అన్నారు. బిజెపి బి టీం గా బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందనడానికి ఇదే నిదర్శనం అన్నారు.2019లో జరిగిన ఆర్టీసీ ఉద్యమంలో కార్మికుల పక్షాన నిలబడింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు. ఏం చేసారు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా తెలంగాణ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తుంచుకోవాలన్నారు.



### సంజీవకు నివాళులర్పించిన
## నాయకులు

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని సంజీవ నగర్ కాలనీ చెందిన భవన నిర్మాణ కార్మికుడు జిట్ట సంజీవ అనారోగ్యంతో మరణించారు. నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం అనుచరులు సంజీవ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో చిట్యాల ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, జిట్టాభిక్షం, జిట్టా రవి,జిట్ట శేఖర్, సైదులు, నూనె శ్రీకాంత్, కొసనం అశోక్ చిత్రగంటి శ్రీను ఉప్పలపల్లి సైదులు, తదితరులు నివాళులర్పించారు.




# యాదవ యుద్ధభేరిని విజయవంతం చేయండి

- ఆగస్టు 13న సరూర్ నగర్ లో యాదవ్ యుద్ధ భేరి
- యాదవ ఐక్య గళాన్ని వినిపిద్దాం
- యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరించిన భేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ చలోయాదవ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ యాదవ విద్యావంతులు వేదిక గౌరవాధ్యక్షుడు భేరి రామచంద్ర యాదవ్ కరపత్రాన్ని శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర విద్యావంతుల వేదిక అధ్యక్షులు చలసాని వెంకట్ యాదవ్ పిలుపుమేరకు యాదవ సోదరులంతా ఈనెల 13న సరూర్నగర్ లో జరిగే యాదవ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలసాని వెంకట్ యాదవ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో యాదవుల 22 ఎమ్మెల్యే, ఏడు ఎమ్మెల్సీ, మూడు లోక్సభ,రెండు రాజ్యసభ సీట్లు కేటాయించాలని అన్ని పార్టీలకు డిమాండ్ చేశారు. పాలకవర్గాల పార్టీలు కేవలం యాదవులను బర్రెలు,గొర్రెలు,ఆవుల పేర్లు చెప్పి వారిని గొర్ల, మేకల కాపరులుగా మారుస్తున్నారన్నారు. కులవృత్తుల చట్రంలో ఇరికించి వారిని రాజకీయంగా ఎదగనీయకుండా అణిచివేస్తున్నారని విమర్శించారు. భవిష్యత్తు యాదవ తరాన్ని యాదవులకు దూరం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. అందుకే సీట్ల వాటా ఆర్థిక వాటా రాజ్యాధికారం అంతిమబాటకు నినదించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. యాదవులు గొర్ల కోసం వర్ల కోసం కాకుండా సీట్ల కోసం పోరాటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యాదవులకు జనాభా కామాషా ప్రకారం తగిన గుర్తింపు అన్ని పార్టీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఎన్నికల బీసీ రాగం వలకపోస్తున్న పాలక పార్టీలు జనాభా ప్రాతిపదికన ఆయా కులాలకు ఎన్ని సీట్లు ఇస్తారో ప్రకటించాలన్నారు. తెలంగాణలో 18 శాతం యాదవ యాదవ ఉప కులాలు ఉన్నాయని గణాంకాలు చెబుతున్నాయన్నారు. యాదవులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్ర బడ్జెట్లో 18 శాతం నిధులు కేటాయించాలని కోరారు. అలాగే యాదవులకు నష్టం కలిగించే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలని విద్యా ఉపాధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, రామచంద్రాపురం,అశోక్ నగర్, గోకుల్ యూత్ అసోసియేషన్ సభ్యులు, కౌంటర్ నెంబర్ శివకుమార్ యాదవ్, లాల్బా యాదవ్ శివ నారాయణ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ సుబ్బారావు యాదవ్ దర్శనత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ

**పాలకీడు,విశాలాభారతి:** మండలంలోని ముసిఒడ్డుసింగారం ప్రాథమిక పాఠశాల యందు శనివారం రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల అధ్యక్షులు చల్లా.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తుందని,దానిలో భాగంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నమని,విద్యార్థులందరూ మంచిగా చదువుకొని ఉన్నతి స్థితిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఉపాధ్యక్షులు,కె.వి సూర్యనారాయణ,ఎంజీఎఫ్ కట్ట శ్రీనివాస్ రెడ్డి,జోనల్ చైర్మన్ బట్టు మధు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మాలోతు బాలు నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోప, సహ ఉపాధ్యాయులు షేక్.యూసుఫ్, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**వనమా వెంకటేశ్వర్లు**




**చిట్యాల,విశాలభారతి:** గతంలో ముఖ్యమంత్రి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రంలో వున్న నిరుపేద వైశ్యుల పిల్లలకు చదువులకు చిరువ్యాపారాల అబివృద్ధి కోసం గత ఎన్నికల ముందు ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని కులాల తో పాటు,ఆర్యవైశ్యుల అభ్యున్నతికోసం వైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి 5 సంవత్సరాలు దాటిపోయింది.మునుగోడు ఉప ఎన్నికలలో రాష్ట్ర మంత్రి కేటీఆర్ మాతో పాటు రెడ్డి కార్పోరేషన్ కు ముడి పెట్టారు. రెడ్డిలలో కూడా అందరు ధనవంతులు లేరు అందులోకూడ నిరుపేదలు వున్నారు కాబట్టి కెసిఆర్ పెండింగ్ పెట్టిన వైశ్య, రెడ్డి కార్పోరేషన్ లు వెంటనే ప్రకటించాలని కోరారు. అన్నిరంగాల వ్యాపారాల్లో అత్యధిక టాక్సీలు చెల్లించగల మేము ప్రభుత్వఫలాలకు మాత్రం మేము అర్హులం కామా ఆర్యవైశ్య పేదలకు ప్రభుత్వ పథకాలు దక్కకపోవటం బాధాకరం అని, నిరు పేద కుటుంబాలకు లక్ష రూపాయలు, డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీలో ప్రాదాన్యం కల్పించాలని, ఈ నెల 15న జిల్లా స్థాయి నాయకులతో చర్చించి ప్రణాళిక బద్దంగా, అన్ని స్థాయి లలో నిరసన కార్యక్రమం చేపడతామని ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## రెగ్యులరైజేషన్ కోసం ఎమ్మెల్సీ కవిత ను కలిసిన కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు

**ఓయూ,విశాలభారతి:** గత ఎన్నో ఏళ్లుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 యూనివర్సిటీలలో బోధన, పరిశోధన, పరిపాలన విధుల్లో పనిచేస్తున్న తమను రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ నాయకులు కలిసి కోరారు.అనంతరం వినతి పత్రం అందజేశారు.శాసనమండలి వద్ద శనివారం కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు రాష్ట్ర జేఏసీ చైర్మన్ డాక్టర్ ఏ పరశురాం, జేఏసీ ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవితలను కలిశారు.ఈ సందర్భంగా కాంట్రాక్టు డిగ్రీ కాలేజీ లెక్చరర్ లను రెగ్యులరైజేషన్ చేసిన నేపథ్యంలో యూనివర్సిటీల కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయడంలో ఎలాంటి అభ్యంతరాలు ఉండబోవని వారు ఎమ్మెల్సీ కవితకు వివరించారు. యూనివర్సిటీలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ కవిత సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని.. చెప్పారని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల జెఏసి తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బాలకోటి,నవీన్ రావు, డాక్టర్ విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.



### లారీ ఢీకొట్టడంతో
## మనస్థిమితం లేని వ్యక్తి మృతి

**చిట్యాల,విశాలభారతి:** జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో మతిస్థిమితం లేని వ్యక్తి మరణించడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రెడ్డిగూడెం గ్రామం మద్దిరాల మండలం సూర్యాపేట జిల్లా కు చెందిన కసనబోయిన నరసయ్య (50) గత కొద్ది రోజులుగా మతిస్థిమితం లేకుండా ఇంటి నుండి వెళ్ళిపోయాడు. శనివారం నాడు చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం శివారులో జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా TS07 UF 3129 నెంబర్ గల ట్యాంకర్ ఢీకొట్టడంతో మృతుడు అక్కడికక్కడే చనిపోయారని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు.



### కరెంట్ షాక్ తో
## మృతిచెందిన బుచ్చిరెడ్డి

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల మండలం ఏపూరు గ్రామానికి చెందిన రైతు ఎంపల్ల బుచ్చిరెడ్డి(55) ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మరణించడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారము రైతు తన వ్యవసాయ బావి వద్ద పొలాని కి నీళ్లు పెట్టడానికి మోటారు ఆన్ చేసే సమయంలో విద్యుత్ తీగ కింద పడి ఉండడంతో దాన్ని సరి చేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కొట్టడంతో బుచ్చిరెడ్డి అక్కడికక్కడే మరణించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్.ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు.

## బోడుప్పల్‌లో పలు పార్టీల బ్యానర్ల పై భారీ జరిమాన




**బోడుప్పల్,విశాలభారతి:** మేడిపల్లి మండలం బోడుప్పల్ బోనాల సందర్భముగా అనుమతి లేకుండా భారీ ఫ్లెక్సీలు కటౌట్లలు ఏర్పాటు చేసినందుకు రాజకీయ పార్టీలకు ఇతరులకు కమీషనర్ వేణు గోపాల్ రెడ్డి జరిమానా విధించారు. ఇట్టి జరిమానాలు బిఆర్ఎస్ పార్టీకి రూ.50.000/. కాంగ్రెస్ పార్టీకి రూ.50.000/ బీజేపీ కి రూ.5.000/ . ఇతరులకు రూ.1000/ చొప్పున ఫైన్ విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇకపై ఎవరు కూడా అనుమతి లేకుండా ఇష్టానుసారం ఫ్లెక్సీలు కటౌట్లు బ్యానర్లు. పోస్టర్స్ ఏర్పాటు చేసి. ప్రజలకు అసౌకర్యం కలిగించరాదని. ప్లాస్టిక్ బ్యానర్స్ వలన పర్యావరణమునకు హాని కలుగుతుందని తెలిపారు. ఈ విషయంలో నగర ప్రజలు. నాయకులు సహకారం అందించాలని కోరారు.



### అసెంబ్లీలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై
# ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి

- రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

**సూర్యాపేట,విశాలభారతి:** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో సానుకూల నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలన్నీ గుర్తు చేసుకుని సీఎం కేసీఆర్ వీలైనంత తొందరగా తమ సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ముఖ్యంగా అర్హులైన వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఇంటి స్థలం లేదా ప్రత్యేక ఇంటి నిర్మాణం చేయాలన్నారు అదేవిధంగా ప్రతి జిల్లా కేంద్రంలో అన్ని సౌకర్యాలతో కూడిన పక్కా జర్నలిస్టు భవనాలు నియోజకవర్గ మండల కేంద్రాల్లో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలని కోరారు.రాష్ట్రంలో అన్ని సంఘాలకు భవనాలు నిర్మించి ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రధాన కారకులైన జర్నలిస్టుల ఆత్మగౌరవం కాపాడేలా ఈ భవనాలు నిర్మించి ఇవ్వాలన్నారు దీంతో పాటు అన్ని కార్పొరేటు ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా ఏమాత్రం ఖర్చు లేకుండా జర్నలిస్టు కుటుంబాల కు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. పోలీసుల నుండి ఎలాంటి ఇబ్బందులు రాకుండా పోలీస్ భరోసా కార్డులు తోపాటు జర్నలిస్టు కుటుంబాలకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని యాదగిరి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలైనా ఇంతవరకు జర్నలిస్టుల సమస్యలు పరిపూర్ణంగా పరిష్కారం కాలేదని ఎక్కడో ఒకచోట కొద్దిమందికి ఇండ్లు ఇంటి స్థలాలు ఇచ్చి చేతులు దులుపుకునే ఆలోచన చేయొద్దని యాదగిరి అన్నారు.జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకుండా జాప్యం చేయొద్దని కోరారు ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు రాష్ట్ర ప్రచార కార్యదర్శి గట్టిగుండ్ల రాము కోదాడ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కొండా ఉదయ్ తదితరులు పాల్గొన్నారు



## తొర్రూర్ చెరువు కట్ట పనుల పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్

**తొర్రూర్ విశాల భారతి:** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల వచ్చిన భారీ వర్షాల కారణంగా ప్రమాదానికి గురైన చెరువు కట్టకు మరమ్మత్తుల పనులు ప్రారంభించడం జరిగింది ఇట్టి పనుల తొర్రూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పరిశీలించారు. అందులో భాగంగా చెరువు కట్టపై ఉన్న చెట్ల తొలగింపు,తూముల యొక్క పరిరక్షణ చర్యల గురించి చర్చించి చెరువు కట్ట సుందరీ కరణ,విద్యుత్ స్తంభాల ఏర్పాటు,లైటింగ్ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి కౌన్సిలర్లు దొంగరి శంకర్ కర్నే నాగరాజు యనమనేని శ్రీనివాస్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



## బోద వ్యాధి రహిత సమాజానికి పాటుపడాలి

**జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్.**

**తొర్రూరువిశాల భారతి:** బోధ వ్యాధి రహిత సమాజానికి పాటుపడాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు.
డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం బోదకాలు వ్యాధి బాధితులకు బకెట్, మగ్గు, టవల్ లను డిప్యూటీ డీఎంహెచ్ఓ గుండాల మురళీధర్ తో కలిసి జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ అందజేశారు. అనంతరం వ్యాధి నిర్మూలన పై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.క్యూలెక్స్ దోమ కాటు కారణంగా బోదకాలు వ్యాపిస్తుందని, వ్యాధిగ్రస్తులను కుట్టిన దోమ ఇతరులను కుడితే వారికీ వ్యాధి సోకుతుందన్నారు. బోదకాలు వ్యాధి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడతుందన్నారు.బోదకాలు వ్యాధి నిర్మూలన మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని, మాత్రల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామపంచాయతీలో పంచా యతీ కార్యదర్శులు తమ గ్రామాల పరిధిలో టాంటాం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. బోద కాలు వ్యాధిగ్రస్తులను గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించేలా దృష్టిసారించాలని తెలిపారు.



## అటవీశాఖ నూతన కమిటీ ఎన్నిక

**విశాల భారతి,ధర్పల్లి:** ధర్పల్లి మండల కేంద్రంలోని అటవీ శాఖ నూతన కమిటీ ఎన్నిక శనివారం రోజు జరిగింది.అటవీ శాఖ చైర్మన్ గా ఇంజపురం మహేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే వైస్ చైర్మన్ కొట్టాల పెద్ద రాజేశ్వర్, కోశాధికారి శివకుమార్, కార్యదర్శి సుంచ భూమయ్య, కమిటి సభ్యులు మిట్టపల్లి రాజ్ కుమార్, గంగాధర్, నారాయణ, నడిపి లక్ష్మణ్, కాసుల సాయిలు, రాజు, అల్లెపు గంగాధర్, సుంచ రమేష్,గంగారం ,రమేష్,గంగాధర్, మోతిలాల్,రాయల్, నడిపి గంగారం,రాజన్న, మల్లయ్య,చిన్న సాయిలు,చిన్న కిషన్, మలవత్ రెడ్డి , చత్రు నాయక్,దర్ సింగ్, అప్సర్, తదితరులు ఎన్నుకోబడ్డారు.



## గాలికుంటు వ్యాధి, నట్టల నివారణ మందులు పంపిణీ

**విశాల భారతి, ధర్పల్లి:** ధర్పల్లి మండల కేంద్రంలోని పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గేదెలకు మరియు ఆవులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు మరియు నట్టల నివారణ మందులు పంపిణీ ఎంపీపీ నల్ల సారిక రెడ్డి, సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాల్ రాజ్ చేతుల మీదుగా మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... దాదాపు 500 గేదెలకు, 108 ఆవులకు టీకాలు మరియు నట్టల మందు గోలీలను పంపిణీ చేయడం జరిగిందని, ఈ యొక్క టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మల్లికార్జున్, పశు వైద్య సహాయక శాస్త్ర చికిత్సకులు డాక్టర్ గంగా ప్రసాద్, వి.ఏ.శివకుమార్, ఓ.ఎస్. సుభాష్, విడిసి చైర్మన్ అర్గుల్ రాజేశ్వర్, బంగారు రాము, శేఖర్,అబ్దుల్ మజీద్,గోపాల మిత్రలు సర్దార్, మహిపాల్ మరియు రైతులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్ర మాజీ మంత్రి మల్లికార్జున్ జయంతి వేడుకలు







**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

తొలి దశ తెలంగాణ ఉద్యమకారుడు,మాజీ కేంద్రమంత్రి డాక్టర్ మల్లికార్జున్ జయంతి వేడుకలను శనివారం గచ్చిబౌలిలోని సంధ్యా కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు ఏర్పాటు చేసిన మల్లికార్జున్ విగ్రహాన్ని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ,మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి,బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ,శేరిలింగంపల్లిమాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ల సమక్షంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తొలి తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, విద్యార్థి దశ నుంచే తెలంగాణ కోసం జరిగిన అనేక పోరాటల్లో చురుకైన పాత్ర ఆయన పోషించారన్నారు.ఆ తర్వాత కేంద్ర మంత్రిగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ,కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందిన నేతల్లో మల్లికార్జున్ ముఖ్యులు అని కొనియాడారు. చరిత్రలో ఆయన పేరు మీద చాలా ప్రభుత్వాలు కృషి చేయాలని పేర్కొన్నారు.



## జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ హమీద్ పటేల్


**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా ఇటీవల నూతనంగా బాధితులు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డిని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ శనివారం కార్యాలయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హమీద్ పటేల్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని సమస్యలపై వెంటనే దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన వినతి పత్రంలో కోరారు. అందులో ముఖ్యంగా సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,మంచినీటితో పాటు పెండింగ్ పనులను సత్వరమే పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



## సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తోంది

**- భీమ్‌గల్ బీఆర్ఎస్ నాయకులు**

**బాల్కొండ,విశాలభారతి:** నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య అన్నారు. శనివారం మండలంలోని బడా భీంగల్, కుప్కల్, లింగాపూర్,పిప్రి,పూరణిపేట్, ముచ్కూర్,మెండోరా,పల్లికొండ,కారేపల్లి,జాగిర్యాల్,రహత్ నగర్, చేంగల్ గ్రామాలకు చెందిన 21 లబ్దిదారులకు 10లక్షల 77వేల రూపాయల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రిల్లో చికిత్సలు పొందిన పేదలకు సీఎం సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు. అనంతరం లబ్ధిదారులు సిఎం కేసీఆర్,మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆర్ మహేష్,జెడ్పిటిసి చౌట్ పల్లి రవి,జడ్పి కోప్షన్ మోయిజ్,రైతుబంధు మండల అధ్యక్షుడు శర్మ నాయక్,ఏఎంసీ చైర్మన్ గునవీర్ రెడ్డి,భీమ్‌గల్ సొసైటీ చైర్మన్ శివసారి నర్సయ్య,ముచ్కూర్ సొసైటీ చైర్మన్ మాలవత్ వెంకటేష్,గ్రామల సర్పంచులు,ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## స్కూల్ బస్సు డ్రైవర్లకు అవగాహన సదస్సు

**తొర్రూరువిశాల భారతి:** శనివారం తొర్రూరు సర్కిల్ పరిధిలోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యానికి మరియు ప్రైవేట్ స్కూల్ డ్రైవర్లకు డిఎస్పి వెంకటేశ్వర్ బాబు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఎంఈఓ బి రాము,తొర్రూర్ సర్కిల్ ఎస్ఐలు జి సతీష్, సిహెచ్ రమేష్, కే జగదీష, క్రాంతి , బి రాజు , ప్రైవేట్ స్కూల్ యాజమాన్య సభ్యులు లిటిల్ ఫ్లవర్ దేవేందర్ రెడ్డి, రమేష్, జయప్రకాష్ తదితరులతో పాటు ప్రైవేట్ స్కూల్ డ్రైవర్లు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎస్పి వెంకటేశ్వర్ బాబు మాట్లాడుతూ ఇటీవల కేసముద్రం,దంతాలపల్లి లో జరిగిన యాక్సిడెంట్ ను గుర్తు చేస్తూ స్కూల్ యజమానూలు ప్రతి నెల తప్పకుండా బస్ కండిషన్ చెక్ చేయించాలని,డ్రైవరు కు ఎట్టి పరిస్థితిలో ఫోన్ ఇవ్వకూడదని,చిన్న రిపేర్లు వెంటనే రెక్టిఫై చేసుకోవాలని,డ్రైవర్ బస్సు నడుపుతున్నప్పుడు తాగి ఉన్నాడా లేదా టెస్ట్ చేయాలని తెలియజేశారు.





## ఆగస్ట్13న చలో కోరుట్ల పద్మశాలి ఆత్మగౌరవ సభ

**విశాల భారతి,ధర్పల్లి:** రాజకీయ పార్టీల అతీతంగా పద్మశాలి రాజకీయ యుద్ధభేరి ఆగస్టు 13 ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు చలో కోరుట్ల పేరుతో దర్పల్లి పద్మశాలి సంఘం లో శనివారం గోడ పత్రులు ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా నిజామాబాద రూరల్ అధ్యక్షులు తాన్నీరు శ్రీనివాస మాట్లాడుతూ.....
పద్మశాలీలు ఆర్థికంగానే గాక రాజకీయంగా కూడా ఎంతో ఎత్తుకు ఎదగాలని పద్మశాలి ఆత్మగౌరవ సభతో సాధ్యమవుతుందని, సమాజంలో పద్మశాలి అధికంగా ఉన్నప్పటికీ రాజకీయంగా వెనుకబడి ఉన్నామని కావున రాజ్యాధికార సాధన కోసం ఆగస్టు 13న చలో కోరుట్ల పేరుతో పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి పద్మశాలి సోదరి,సోదరీమణులు, యువకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి నిజామాబాద్ రూరల అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్, మండల అధ్యక్షులు చిలుక రాజేశ్వర్, మరిపెద్ది రాజు, మదసూ మధు, తాళ్ళ శ్రీధర్, కొండ శ్రీనివాస్, గంగా మోహన్, పాము నారాయణ, గుండు క సత్యనారాయణ,దాసరి గంగాధర్, మహెందర్, బింగి సత్యనారాయణ,నూకల నరేందర్, నర్సయ్య,బింగి సాయిలు, నూకల రమేష్ తదతరులు పాల్గొన్నారు.



## కార్లు కొని చీటింగ్ చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**7 కార్లు, మొబైల్ ఫోన్ స్వాధీనం**

**50 లక్షల విలువ గల కార్లను సీజ్ చేసిన పోలీసులు**

**మిర్యాలగూడ,విశాలభారతి:** కార్లు కొని చీటింగ్ చేస్తున్న వ్యక్తిని మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. జిల్లా యస్.పి అపూర్వరావు ఐపిఎస్ విలేకరుల సమావేశంలో కేసుకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో నందిపహాడ్ ఎక్స్ రోడ్ (నార్కెట్ పల్లి అద్దంకి హైవే) వద్ద టూ టౌన్ పోలీసులు
వాహనాలను తనిఖీలు చేస్తుండగా నెంబర్ ప్లేట్ లేని బ్లూ కలర్ గల మారుతి బెలేనో కారు అనుమానస్పదంగా కనిపించడంతో సంబంధిత కారును ఆపి డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందని అన్నారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన షేక్ వాజీద్ గత కొంతకాలం నుండి సెల్ఫ్ డ్రైవింగ్ కార్లని రెంటల్ కు మరియు సెకండ్ హ్యాండ్ కార్లు కొని, అమ్మే వ్యాపారంలో వచ్చే డబ్బులతో అతని కుటుంబ అవసరాలకు, విలాసవంత మైన జీవితం పడిపోయాడని డబ్బులు సరిపోకపోయే సరికి సులబంగా డబ్బులు సంపాదించాలని మిర్యాలగూడ మరియు నల్లగొండ లో అతనికి పరిచయం ఉన్న వ్యక్తులకు రెంటల్ అగ్రిమెంట్ రాసి, వారికి అడ్వాన్స్ గా కొంత డబ్బులు చెల్లించి కార్లు తీసుకొని వచ్చి, ఆ తర్వాత వారికి తెలియకుండా ఆ కార్లను హైదరాబాద్ లో ఉండే పుల్లూరి రాజు వద్దకు తీసుకుపోవాదంతో వాజీద్ యాజమానులను మోసం చేసిన విషయాన్ని తెలుసుకొని పుల్లూరి రాజు వారి ఇద్దరి మధ్యన వ్యాపారంలో వచ్చిన మనస్పర్ధలు మనసులో పెట్టుకొని ఆ కార్లను షేక్ వాజీద్ కు తెలియకుండా ఒక కారును అమ్మినట్లు గానే మిగతా కార్లను అమ్మాలని పుల్లూరి రాజు తన దగ్గరనే పెట్టుకున్నాడు. ఆ తర్వాత షేక్ వాజిద్ లిటిగేషన్ ఉన్న కార్లను హైదరాబాద్ లో కొని అమ్మే వ్యక్తి షాబాజ్ కు ఈ నేరము గురించి చెప్పి, ఒక కారును అమ్మగా అతను రూ. 7లక్షల 50వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని నిందితుడు ఒప్పుకున్నాడని అన్నారు. మిగతా ఇద్దరూ పరారీలో ఉన్నారని త్వరలోనే అరెస్టు చేయడం జరుగుతుందని, నిందితుల పై సెక్షన్ లలో కేసులు నమోదు చేసి కోర్టులో ఆధారపరిచి రిమాండ్ తరలించడం జరుగుతుందని తెలిపారు.

**నేరస్తుల వివరాలు :**

1. షేక్ వాజిద్ వయసు29, వృత్తి: కార్ల వ్యాపారం, నివాసం మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్
2. పుల్లూరి రాజు వయసు: 32
వృత్తి: కార్ల వ్యాపారం, నివాసం: కొత్తపేట హైదరాబాద్ (ప్రస్తుతం పరారీలో ఉన్నాడు)
3. షాబాజ్ నివాసం: హైదరాబాద్ (ప్రస్తుతం పరారీలో ఉన్నాడు) మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి ఆధ్వర్యంలో కేసును చేదించిన సీఐ పి. రాఘవేందర్, మిర్యాలగూడ టూ టౌన్ ఎస్.ఐ. అనంతు శివ తేజ్, కానిస్టేబుల్స్ వెంకటేశ్వర్లు, నాగరాజు, వెంకటేశ్వర్లు రామకృష్ణ లను యస్.పి అభినందించారు.

## యాడి జాంకి జీవితం నేటి తరానికి ఆదర్శం

**యాడి జాంకి పార్థివ దేహానికి నివాళులర్పించిన వద్త్య దేవేందర్ నాయక్**



**దేవరకొండ, విశాలభారతి :** నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగాల్ గ్రామానికి చెందిన తుల్జా భవాని ఆలయ పూజారి జీవన్ భగత్ నాయనమ్మ యాడి జాంకి నిన్న రాత్రి తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వద్త్య దేవేందర్ నాయక్ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, యంపీపి జాని యాదవ్, రైతుబంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మంజ్యా నాయక్ లతో కలిసి యాడి జాంకి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యాడి జాంకి జీవిత ఘట్టాన్ని స్మరించుకున్నారు. వందల ఏండ్లుగా భక్తి భావంతో జీవించి భక్తి శ్రద్ధలతో మాత తుల్జా భవాని దేవతకు పూజలు జరుపుతు ఆ జగన్మాత సేవలను జిల్లాంతరాలకు వ్యాప్తింపజేయడంలో యాడి జాంకి కృషి మరువలేనిదని అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులను ప్రేమతో పలకరించి, అందరి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని నిండు మనసుతో ఆశీర్వదించేదని అన్నారు. మూడు తరాలను చూసి జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని కుటుంబాన్ని ఉన్నత స్థితిలో నిలిపిన ఆమె జీవితం నేటి సమాజానికి స్ఫూర్తి దాయకమని అన్నారు.
వద్త్య దేవేందర్ వెంట గ్రామ పెద్దలు మకట్ లాల్, డాకు, మోతి లాల్, బిచ్చు, పాండు, కాలో, పాప, బాబు, పుల్ల, అచ్చు, గిరి యాదయ్య, బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బొమ్ము గోవిందు, యువజన నాయకులు పూల్ సింగ్, తదితరులు ఉన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**భీమ్‌గల్ బిజెపి నాయకులు.**

**బాల్కొండ,విశాలభారతి:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బాల్కొండ నియోజకవర్గం బీజేవైఎం ఇంచార్జి కనికరం మధు కోరారు. నియోజకవర్గంలోని భీమ్‌గల్ మండలం బిజెపి నాయకులు కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బీజేవైఎం నియోజకవర్గ ఇంచార్జి కనికరం మధు మాట్లాడుతూ గత 31 రోజులుగా కార్మికులు తమ డిమాండ్లను పరిష్కారించాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించు కోకపోవడం దారుణమని అన్నారు. జీవో నెం 51ని రద్దు చేసి,జీవో నెం 60 ప్రకారం పనికి తగిన వేతనాలు చెల్లించాలని తెలిపారు.ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.లేని పక్షణ బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భీమ్‌గల్ పట్టణ అధ్యక్షుడు యోగేశ్వర నర్సయ్య, పార్థసారథి ,దయ ప్రవీణ్, సంధ్య రాజు,హకీమ్ భాయ్, తోట ఈశ్వర్, వెంకటేష్,నవీన్,అజయ్,గణ తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి



**పాలేరు,విశాలభారతి:** చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన కూసుమంచి మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాలు ఇలా ఉన్నాయి. నరసింహుల గూడెం గ్రామానికి చెందిన వెన్నబోయిన వెంకట్ రాములు'47' తండ్రి రంగయ్య శుక్రవారం సుమారు మూడు గంటలకు గండ్ల చెరువు కు చాపల వేటకు వెళ్లాడు. సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో స్థానికులు వెళ్లి చూడగా విగతా జీవిగా ఉన్నాడు. పక్కనే ఉన్న కరెంటు మోటారు వైరు గమనించ పోవడంతోనే ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు తెలిపారు. ఇదే చెరువులో ఇంత ముందు ఇద్దరు కరెంటు శాఖకు గురై మరణించారని తెలిపారు.



## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

**పాలేరు,విశాలభారతి:**డబ్బా పాలు వద్దు, తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షకురాలు లక్ష్మి అన్నారు. తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామం అంగన్వాడీ కేంద్రం లో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లి పాలల్లో వివిధ రకాల పోషకాలుంటాయని, పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే సహజ రోగ నిరోధక శక్తి కలిగేలా చేస్తాయని అన్నారు. అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే అపోహ, అనుమానాలు వదిలి బిడ్డకు తల్లి పాలు పట్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కవిత,గ్రామ దీపిక వసంత, అంగన్వాడీ టీచర్స్,పూలమ్మ, సుహాసిని, ఎస్.ఎచ్.జి సభ్యులు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు కాలువలో దూకి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**కుటుంబ సమస్యలతోనే జీవితం మీద విరక్తి**



**పాలేరు,విశాలభారతి:** కూసుమంచి మండలం పాలేరు జలాశయం వద్ద మినీ హైడల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి వెళ్లే కాలువలో శనివారం తెల్లవారు జామున 5గంటల ప్రాంతంలో కాలువలో దూకి ఆత్మ హత్య యత్నానికి పాల్పడ్డాడు.అతనికి ఒక చెట్టు వేరు దొరకడంతో దానిని పట్టుకొని ఉన్నాడు. శనివారం ఉదయం 9గంటల సమయంలో స్థానికులు, జాలర్లు గుర్తించడంతో అతనిని కాపాడి 108 వాహనం ద్వారా ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. కాగా ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తిని ఖమ్మం నగరంలో రేవతి సెంటర్ కి చెందినట్లు గుర్తించారు. అతను ఒక ప్రవైట్ స్కూల్ లో జాబ్ చేస్తున్నట్లు,కుటుంబ సమస్యలతో జీవితం మీద విరక్తి కలిగి కాలువలో దూకినట్లు ఆయన తెలిపాడు.



## సంక్షేమ హాస్టల్లలోని సమస్యలపై కెవిపిఎస్ జిల్లా వ్యాప్త సర్వే

- పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలి
- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

**సూర్యాపేటవిశాలభారతి:**జిల్లాలోని సంక్షేమ హాస్టల్ల విద్యార్థుల సమస్యలపై కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఈనెల ఆరో తేదీ నుండి 15వ తేదీ వరకు సర్వే నిర్వహించనున్నట్లు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి తెలిపారు ఈరోజు సూర్యాపటలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో సమస్యలపై జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అనేక హాస్టల్లో సొంత భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సమస్యలపై సర్వేలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, టేకుల సుధాకర్, నాగమణి, ఇరుగు రమణ, బాలస్వామి,సైదులు, గిరి తదితరులు పాల్గొన్నారు.

# పొలిటికల్ ఐసీయూలో.. డాక్టర్ సాబ్‌లు

- డాక్టర్లుగా సక్సెస్.. పొలిటికల్‌గా ఫెయిల్యర్
- రాజకీయంగా జనం నాడి పట్టడంలో విఫమయిన డాక్టర్ల
- అటు ప్రొఫెషన్‌కు టైమ్ ఇవ్వలేక.. ఇటు రాజకీయాల్లో రాణించలేక.... లైట్‌గా తీసుకుంటున్న అధిష్టానాలు
- ప్రతీ ఎన్నికల్లో చుక్కెదురే... అవకాశాలు కోసం చూసీ చూసీ నైరాశ్యంలో డాక్టర్ లీడర్లు



**నిజామాబాద్,విశాలభారతి:**వైద్యరంగంలో ఎవరికి వారే సాటి. కష్టపడి ఉన్నత చదవులు చదవి పైకొచ్చినవారే అంతా. ఇటు వైద్యవృత్తిలో రాణిస్తూ .. అటు సేవారంగంపై దృష్టి సారించిన వా రెందరో. కానీ కొందరు స్వచ్ఛంధ సంస్థలకు పరిమితమై సేవలు చేస్తే.. మరికొంత మంది రాజకీయం గా ఎదగాలని కోరుకుంటారు. అయితే ఎమ్మెల్యే, లేదా ఏద్దైనా పదవిలోఉంటే మరింత సేవ చేయవచ్చనే ధ్యాస, ఉద్దేశ్యంతో రాజకీయంగా ఆరంగేట్రం చేసిన వారెందరో. కానీ ఒక్కసారి వారి రాజకీయ లైఫ్ పరిశీలిస్తే చూస్తే ఎవరిదీ ఆశాజనకంగా కనిపించదు. అన్నీ గాయాలే. ఎదురుచూపులే. పట్టింపులేని తనాలే. పట్టించుకోని అధిష్టానాలే. ఆపరేషన్లు చేయడంలో నిష్ణాతులు వారు. వృత్తిపరంగా మంచి డాక్టర్ అని పేరు తెచ్చుకున్నవారే. కానీ రాజకీయంగా మాత్రం ఎటూ ఎదగలేక.. ఇంకా ఏవైనా అవకాశాలు రాక పోతాయా అనే ఎదురుచూపుల్లోనే ఉన్నారు. ఆశ చావదు. నిరాశ వీడదు. అందుకే ఐసీయూలోనే మన రాజకీయ వైద్యులున్నారనే మాట ఇక్కడ ప్రస్తావనర్హం. నిజామాబాద్ జిల్లాలో పరిస్థితి చూస్తే... ముఖ్యంగా నలుగురు వైద్యులు రాజకీయంగా తమ భవిష్యత్తును పరీక్షించుకుందామని వచ్చి.. ప్రజల నాడి తెలియక.. అధిష్టానం ఆలోచనలకు రీచ్ కాక అలా ఆస్పత్రిబెడ్ మీదే ఉండిపోయారు. ఇందులో అంతో ఇంతో కొంత నయమని చెప్పాల్సింది డాక్టర్ భూపతిరెడ్డే. ఎందుకంటే కనీసం అధిష్టానం అతనికి ఎమ్మెల్సీ అయినా ఇచ్చింది. ఇదీ ఆయన నిలబెట్టుకోలేకపోయాడు. తర్వాత రూరల్ బరిలో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అవకాశం ఇచ్చినా గెలవలేదు. మరోసారి కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశిస్తున్నా.. ఇప్పుడు పోటీ పెరిగింది. జనాల్లో ఉన్నవారికి, సర్వే రిపోర్టులో బెటర్ అని తేలిన వారికే అధిష్టానం టికెట్లు ఇచ్చేలా ఉంది. ఆ కోణంలో మన డాక్టర్ సాబ్ బహుదూరంలో ఉన్నాడనే చెప్పాలి. ఇక ఆర్మూర్ నుంచి మధుశేఖర్ చేయని ప్రయత్నం లేదు. ఆఖరిని మొన్నటి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ దాకా ఎదురుచూసి నిరాశపడ్డాడు. ఇప్పుడు పొలిటికల్‌గా ఏమి చేయాలో తెలియక ఆలోచనలో పడ్డాడు. ఏమి చేయాలన్నా అప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవు. రాజకీయాలంతా కాస్ట్లీ అయిపోయాయి మరి. డాక్టర్ శివప్రసాద్ పీఆర్‌పీ నుంచి తన రాజకీయ ఆరంగేట్రాన్ని ప్రారంభించినా అదృష్టం వరించ లేదు. బీఆరెస్‌లో చేరినా నుడా డైరెక్టర్‌తో సరిపెట్టారు. కాంగ్రెస్ నుంచి అర్బన్ టికెట్ ఆశించినా వారు పెద్దగా పట్టించుకోలేదు. దీంతో మళ్లీ తన ఆస్పత్రికే పరిమితమయ్యాడు. గిరిజన వైద్యుడు, కాంగ్రెస్ వీరాభిమాని డాక్టర్ మోతీలాల్ పరిస్థితి కూడా అంతే. ఇప్పటికీ నిజామాబాద్ రూరల్, బాన్సువాడ నుంచి టికెట్ ఆశిస్తున్నాడు.కానీ అధిష్టానం ఇస్తుందా..? ఇతని అభ్యర్థిత్వాన్నిపట్టించుకుంటుందా..? అంతా సీన్ కనబడటం లేదు. డాక్టర్లుగా రోగుల నాడి పట్టి.. వారికి మెరుగైన చికిత్సలు అందించి సక్సస్ డాక్టర్లుగా ముద్రపడిన వీరంతా రాజకీయంగా మాత్రం ఐసీయూలో చికిత్సలు పొందుతున్నట్టే ఉంది ప్రస్తుత పరిస్థితి.



## రోడ్లు,వంతెనలు నిర్మించండి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్**

**షాద్‌నగర్ విశాలభారతి:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు షాద్ నగర్ నియోజకవర్గం లో రోడ్లు గుంతల మయంగా మారాయని, అదేవిధంగా వర్షాలకు వస్తున్న నదుల వద్ద వంతెనలు నిర్మించకుండా ఉండడంతో ప్రజలు వాగు దాటేటప్పుడు చనిపోతున్నారని అసెంబ్లీలో శనివారం ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ సభ దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలో వర్షాలకు రోడ్లన్నీ పాడయ్యాయని వాటికి మరమ్మత్తులను వెంటనే రెన్యువల్ చేయాలని ఎమ్మెల్యే స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై స్పీకర్ సంబంధిత పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమాధానం కోరారు. వాటి వివరాలు అందాయని వీటిని పరిశీలించడం జరుగుతుందని మంత్రి ఎర్రబెల్లి సమాధానం ఇచ్చారు.



### తహసిల్దార్ శ్రీనివాసనరావును

## కలిసిన మల్లారెడ్డి

**శేరిలింగంపల్లివిశాలభారతి:**శేరిలింగంపల్లి మండల రెవెన్యూ తహసీల్దారుగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.పూల మొక్కను బహుకరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవకుండా,వాటిని పరిరక్షించాలని కోరారు.

## నీటి సంపులో పడి చిన్నారి మృతి

- మూగతల్లి రోదనలతో గ్రామస్తుల కన్నీరు
- జుజ్జుల్రావుపేట గ్రామం డబల్ బెడ్ రూమ్ ల్లో ఘటన
- ప్రక్కింటి సంపు పై నిర్లక్ష్యంతో బస్తా కప్పి ఉంచడమే కారణం

**పాలేరు,విశాలభారతి:**ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి రెండేళ్ల చిన్నారి మృతి చెందిన ఘటన కూసుమంచి మండలంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. జుజ్జుల్ రావుపేట గ్రామం నేలమర్రి ఎల్లయ్యమమత దంపతుల కుమార్తె శైలజ డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్నారు. సాయంత్రం ఐదు గంటల నుంచి పాప కనిపించకపోవడంతో వెతక సాగారు. ప్రక్కింటి బానోత్ చిరంజీవి నీటి సంపులో చిన్నారి మృతదేహం కనిపించింది. అది చూసిన తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. తల్లి మమత పుట్టుక నుంచే మూగ.. ఆమె రోదిస్తున్న తీరు గ్రామస్తులను కంటతడి పెట్టించింది. చిన్నారి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకు న్నాయి. సంపు పై మూత పెట్టకుండా బస్తా కప్పి నిర్లక్ష్యం వహించిన బానోత్ చిరంజీవి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## ప్రభుత్వ పాఠశాలలపై జిల్లా అధికారులు నిఘ పెట్టాలి

భువనగిరి,విశాలభారతి: యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సరైన సమయానికి రాకపోవడం, ఎప్పుడు వస్తున్నారు ఎప్పుడు పోతున్నారు అర్థం కాకపోవడం వారంలో నాలుగు రోజులు కూడా పాఠశాలకు రాకపోవడం వలన విద్యార్థులు చదువుకు దూరమై విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరికి చెప్పాలో తెలియక అనేక గ్రామాలలో ప్రైవేట్ పాఠశాలలోకి పంపించడం వలన.. కొన్ని గ్రామాలలో స్కూల్ మొత్తం మూతపడటం చూస్తున్నాం విషయం తెలుసుకున్న విశాల భారతి ప్రతినిధి కొన్ని గ్రామాలలో పర్యటించినప్పుడు అనేకమంది విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు రాకపోవడం వలన ఫీజులు కట్టి ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నామని చెప్పడం విశేషం ఉపాధ్యాయులు వచ్చిన కొన్నిచోట్ల వారు చదువుపై శ్రద్ధ పెట్టకపోవడం వలన విద్యార్థులు పూర్తిగా చదువుకో దూరంగా కావలసిన పరిస్థితి ఏర్పడింది.. జిల్లా విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ చూపి పర్యవేక్షణ ఏర్పాటు చేసి పేద విద్యార్థులు పాఠశాలలకు వచ్చే విధంగా బాధ్యతలు తీసుకోని పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



## సమయస్ఫూర్తితో నిండు ప్రాణం కాపాడిన ఆర్‌ఎంపీ వైద్యులు రమేష్ గౌడ్

**శాలువాతో సత్కారించి అభినందనలు తెలియజేసిన కార్పొరేటర్ హమీద్ పటేల్**

**శేరిలింగంపల్లి విశాలభారతి:** కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ బీ బ్లాకులో నాలుగు రోజుల క్రితం తన స్నేహితుడిని కలవటానికి వచ్చి, అకస్మాతుగా గుండెనొప్పికి గురైన ప్రతాప్ (29) అనే వ్యక్తికి సమయస్ఫూర్తితో, సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన ఆర్‌ఎంపీ వైద్యులు రమేష్ గౌడ్ కు కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ కలసి శాలువాతో సత్కారించి, అభినందనలు తెలిపారు.ఒక నిండు ప్రాణాన్ని కాపాడి, ఆ వ్యక్తి పై ఆధారపడిన కుటుంబాన్ని రోడ్డున పడకుండా చేసారని హమీద్ పటేల్ అన్నారు.ఈ ఒక్క సందర్బంలోనే కాకుండా గతంలో ఇలాంటి సమయస్ఫూర్తి చూపించి చాలా మంది ప్రాణాలు డాక్టర్ రమేష్ కాపాడరని గుర్తు చేసుకున్నారు. ఎప్పుడు డబ్బుపై ఆశతో కాకుండా, ప్రతి పేదవానికి ఉచితంగా తాను వైద్యం చెయ్యటంతో, పలు ప్రైవేట్ ఆసుపత్రి వారిచే ఉచిత హెల్త్ క్యాంపులు పెట్టించిన ఘనత డాక్టర్ రమేష్ సొంతమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ గారు, సీనియర్ నాయకులు రూప రెడ్డి, మంగమ్మ, లావణ్య, గిరి గౌడ్, యాదగిరి, అబేద్ అలీ, వెంకట్ రెడ్డి, రాజశేఖర్, సత్తిబాబు, నరేష్ తదితరులు ఉన్నారు



## త్యాగాల తెలంగాణలో ఉద్యమకారులకు గుర్తింపు ఏది

**సంగిశెట్టి క్రిస్టఫర్.**

**యాదాద్రి భువనగిరి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా ఉద్యమకారులు త్యాగాలతో కూడిన పోరాటాలు చేసి రాష్ట్రం సాధించి పది సంవత్సరాలు అవుతున్నప్పటికీ నేటి వరకు ఉద్యమకారులను గుర్తించకపోవడం బాధాకరమని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన శనివారం విశాల భారతి ప్రతినిధితో మాట్లాడుతూ అనేకమంది ఉద్యమకారులు తెలంగాణ సాధన కోసం పోరాటాలు చేసి అమరులు కావడం మరి కొంతమంది కేసులపాలై జైలు జీవితాలు గడిపి ఆర్థికంగా చితికిపోయి నష్టపోయిన కుటుంబాలను ఆనాటి ఉద్యమ నాయకుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఈనెల 20న హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు విజయవంతం చేయడం కోసం పార్టీలకతీతంగా ఉద్యమకారులు సదస్సును విజయవంతం చేయాలని క్రిష్టఫర్ కోరారు ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నట్లుగానే ఉద్యమకారులు కూడా ఉద్యమకాల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను తెలంగాణ సమర్యోధులుగా గుర్తించి ఝార్ఖండ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి గౌరవిస్తుందని నెల నెల పెన్షన్ ఇస్తూ అనేక రాయితీలతో ప్రభుత్వం గౌరవిస్తున్నదని ఉద్యమకారుల బాధలు తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్ మన రాష్ట్రంలో కూడా గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని క్రిష్టఫర్ విజ్ఞప్తి చేశారు అన్ని నియోజకవర్గాలలో ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం ఇచ్చే డబల్ బెడ్ రూమ్ దళిత బంధు బీసీ రుణాలంటి వాటిలో ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పోస్టులో అవకాశం కల్పించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో. ఎస్కే చాందు సంగిశెట్టి జనార్ధన్ శ్రీనివాస్.. కళ్యాణి ఉమా యాదగిరి రాజు నరసింహా పాల్గొన్నారు



### రాజకీయంగా కాక పెట్టిస్తున్న కోకాపేట

అధిక ధరలకు భూములను విక్రయించడం రాజకీయంగానూ వివాదంగా మారుతున్నది. కానీ వాటిని కప్పి ఉంచేలా ప్రభుత్వం తెలంగాణ ప్రగతికి చిహ్నంగా పెరిగిన ధరలే నిదర్శనంగా చెబుతూ మభ్యపెడుతుందనే విమర్శలు వస్తున్నాయి. గతంలోనూ తెలంగాణ ఉద్యమ సమయంలో భూముల వేలానికి వ్యతిరేకంగా నినదించిన ఆ పార్టీ నేతలే... భూములను విక్రయించడమేంటనీ విమర్శలు గుప్పిస్తున్నారు. ఉన్న భూములను అమ్ముకుంటూ సొమ్ము చేసుకోవడం ప్రభుత్వం దివాలా తీసిన దానికి నిదర్శనంగా ప్రతిపక్షాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ఎకరం వంద కోట్ల వేడి చల్లారక ముందే మరో వంద ఎకరాలను విక్రయించి మరెన్నీ వివాదాలకు ప్రభుత్వం తెరలేపుతుందనేది ఇప్పుడు సర్వతా ఆసక్తిగా మారింది.


# కోకాపేట జోష్‌లో బుద్వేల్ భూముల వేలం


## మరో వంద ఎకరాల వేలానికి ప్రభుత్వం చర్యలు
## కోకాపేట రికార్డు ధరలపై నివ్వెరపోతున్న జనాలు
## రాజకీయంగా కాక పుట్టిస్తున్న ఎకరం రూ. వంద కోట్లు
## అసాధారణ ధరలపై రియల్ వర్గాల్లో మిశ్రమ స్పందన
## సిటీ మార్కెట్‌పై ప్రభావం పడుతుందంటున్న నిపుణులు
## తెలంగాణ ప్రగతికి నిదర్శనంగా చెప్పకుంటున్న ప్రభుత్వం
## పెరుగుట విరుగుటకేననే సర్వత్రా విమర్శలు




### జీవో నెం. 111 ప్రభావంతో కోకాపేట కాసుల వర్షం...

రంగారెడ్డి జిల్లాలోని గండిపేట మండలం, కోకాపేటలో హెచ్ఎండీఏ డెవలప్ చేసిన నియోపోలిస్ ప్రాజెక్టు ప్రభుత్వానికి కాసులు కురిపిస్తోంది. గతేడాది తొలి విడతగా 49 ఎకరాల విస్తీర్ణంలోని ప్లాట్లను విక్రయించగా... ప్రభుత్వానికి రూ. 2వేల కోట్లు వచ్చాయి. రెండో విడతగా మొత్తం 45 ఎకరాల్లో ఉన్న ఏడు ప్లాట్లకు ఈ వేలం నిర్వహించడం ద్వారా గతం కంటే 50శాతం అధిక ధర పలికింది. దీంతోపాటు ఎకరం వంద కోట్ల ధర పలికి ప్రభుత్వంపై కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ లెక్కన హైదరాబాద్‌లో ఒక్క ఏడాది భూముల ధరలు అధికారిక ధరలతో 50శాతానికి పైగా పెరిగితే... రియల్ మార్కెట్ మరింత దూకుడుగా ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. అయితే ఇదంతా కూడా తెలంగాణ ప్రభుత్వం జీవో నెం. 111ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడమే భూముల ధరలు రాకెట్ వేగంతో పెరగడానికి కారణంగా మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.




**విశాలభారతి, హైదరాబాద్ :**

దేశంలో ఎక్కడా లేనంటుగా ఎకరం రూ. వంద కోట్లకు భూములను విక్రయించిన హెచ్ఎండీఏ అదే జోష్‌లో మరో వందెకరాలను విక్రయించేందుకు సర్వం సిద్ధం చేసుకున్నది. అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులతో వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తున్న వెస్ట్ సిటీలో మరో కాసులు కురిపించే కామధేనువును బరిలో నిలపనుంది. భూముల విక్రయంతో తెలంగాణలో రియల్ ఎస్టేట్ డిమాండ్ ఓవైపు క్రమంగా పెరుగుతుంటే... అందనంతా ఎత్తుకు చేరుతున్న భూముల ధరలు సాధారణ జనాలతోపాటు రియల్ వర్గాలనే కలవరపెడుతున్నాయి. అయినా ఏమాత్రం తగ్గేదేలే అన్నట్లుగా మూడు వేల కోట్లు ఆర్జించిన 15రోజుల్లో మరో రూ. 4వేల కోట్ల బేరానికి ఏర్పాట్లు పూర్తి చేసింది.

హైదరాబాద్ విశ్వనగరం వైపు శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడం ఇక్కడి రియల్ మార్కెట్‌ను పరుగులు పెట్టేలా చేస్తోంది. వెస్ట్ సిటీలో అనూహ్యమైన ధరలతో భూములను హాట్ కేకుల్లా విక్రయిస్తున్న ప్రభుత్వం... ఆ వేడి చల్లారక ముందే మరో వంద ఎకరాలను ఏకధాటిగా విక్రయించడమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. కోకాపేటలోని భూములను దేశంలోనూ ఎప్పుడూ, ఎక్కడా జరగని రీతిలో వేలం నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం... రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లో మల్టీ పర్పస్ జోన్ పేరిట 100 ఎకరాల స్థలాన్ని హెచ్ఎండీఏ ద్వారా అమ్మకానికి తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.

బుద్వేల్‌లో మొత్తం వంద ఎకరాల విస్తీర్ణంలోని మొత్తం 14ప్లాట్లకు హెచ్ఎండే వేలం వేయనుంది. ఒక్కో ప్లాటు విస్తీర్ణం 3.47 ఎకరాల నుంచి 14.33 ఎకరాలుగా ఉండగా.. ఎకరాకు కనీస ధరగా రూ. 20 కోట్లుగా నిర్ణయించింది. ఆగస్టు 10న ఈ భూములను ఈవేలం ద్వారా విక్రయించనుండగా, ఎకరం కనీసం రూ. 3035 కోట్లకు విక్రయించిన ప్రభుత్వానికి రూ.3500 కోట్లకు పైగా సమకూరే అవకాశం ఉంది. ఇదంతా హైదరాబాద్ మార్కెట్‌కు ఉన్న డిమాండ్‌ను స్పష్టం చేస్తున్నప్పటికీ... రాకెట్ వేగంతో భూముల ధరలు పెరగడం ఇప్పుడు సామాన్యుడితోపాటు, సాధారణ, మధ్య తరగతి స్థాయి బిల్డర్లు నివ్వెరపోతున్నారు. ప్రభుత్వమే అధిక ధరలకు భూములను అమ్ముకుని సొమ్ము చేసుకుంటే.. బహిరంగ మార్కెట్ ధరలను నియంత్రించేది ఎవరనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఈ వేలంలో భూముల ధరలు పెరగుతుంటే ఆ స్థాయిలో మిగతా అన్ని చోట్ల ప్రైవేటు భూములకు ధరలు పెరుగుతాయా? ఒకవేళ దానికి భిన్నంగా హైదరాబాద్‌లో భూముల ధరలు భారీగా పెరిగాయనే ప్రచారంతో.. ఇతర ప్రాంతాల నుంచి ఇప్పుడున్నంత వేగంగా పెట్టుబడులు వస్తాయా? అంటూ ఆందోళన చెందుతున్నారు.

**అసాధారణ ధరలపై రియల్ వర్గాల్లో భిన్న స్వరాలు**

దేశంలో ఇప్పటివరకు ఎక్కడా కొనుగోళ్లు జరగని రీతిలో హైదరాబాద్ భూములకు ఎకరం వంద కోట్లకు అమ్ముడుపోవడం సాధారణ జనాలు ముక్కన వేలేసుకుంటున్నరు. అయితే రియల్ వర్గాల్లోనూ అధిక ధరలపై భిన్న స్వరాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే గత ప్రభుత్వాలతోపాటు, తెలంగాణ సర్కారు కూడా కేవలం వెస్ట్ సిటీ డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యతనిస్తూ మౌలిక వసతులును కల్పిస్తుండటంతో ఈ ప్రాంతం శాచురేట్ అయ్యే స్థాయికి చేరింది. ఇప్పటికే బహిరంగ మార్కెట్‌లో భూముల లభ్యత మందగించగా... అధిక ధరలకు ప్రభుత్వమే విక్రయించడం మొదలుపెడితే.. ఇక బహిరంగ మార్కెట్ ధరలు ఏ తీరుగా పెరుగుతాయోననే ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటివరకు కోకాపేట్ భూముల వేలంలో జరిగిన రెండు బిడ్డింగులలో బడా రియల్ ఎస్టేట్ కంపెనీలే ప్రాతినిధ్యం వహించగా... ఇదే తరహాలో భూముల వేలం ప్రక్రియ కొనసాగితే... చిన్న, సాధారణ, మధ్య స్థాయి బిల్డర్లు కనుమరుగయ్యే ప్రమాదం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే గనుక జరిగితే బడా కంపెనీల రంగ ప్రవేశంతో ఆఫర్డబులిటీకి తావు లేకుండా పోవడంతోపాటు, సామాన్యుడి సొంతింటి కల రూ. కోటికి చేరువయ్యే ప్రమాదం ఉంది. ఇలాగే కొనసాగితే... ఒకప్పుడు ఢిల్లీ, గుర్గాం వంటి ప్రాంతాల్లో రాకెట్ వేగంగా జరిగిన రియల్ ఎస్టేట్ క్రయవిక్రయాలు... అక్కడి లోపాల కారణంగా ఒక్కసారిగా పడిపోతే పరిస్థితి ఏంటనీ చర్చించుకుంటున్నారు.

# ప్రత్యేక ప్రణాళికతో జీవోనెం. 111 భూముల అభివృద్ధి

- ప్రత్యేక ప్రణాళికతో జీవోనెం. 111 భూముల అభివృద్ధి
- రాష్ట్ర వ్యాప్తంగా సమగ్రమైన మాస్టర్ ప్లాన్ అవసరం.
- క్రెడాయ్ తెలంగాణలో నూతన కార్యవర్గం ఎన్నిక
- రియల్ ఎస్టేట్ రంగంలో నైపుణ్యాలను పెంచేలా కొత్త కమిటీ ప్రాధాన్యత
- జిల్లా స్థాయిలో రియల్ మార్కెట్ అభివృద్ధిపై దృష్టి

**విశాలభారతి, హైదరాబాద్ :**

ప్రత్యేక ప్రణాళికలతో జీవో నెం. 111 పరిధిలో ఉన్న భూములను డెవలప్ చేయాలని, కొత్త నగరానికి నిర్మిస్తూనే పర్యావరణహితమైన విధానాలను అమలు చేయాలని క్రెడాయ్ తెలంగాణ నూతన కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరుతున్నది. కొత్త కార్యవర్గ సభ్యులతో కొలువుదీరిని నూతన కమిటీ ఈ సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యాచరణ, ఈ రంగంలో వృత్తి నైపుణ్యాలను పెంచేలా ప్రణాళికలను ప్రకటించింది. అయితే ఎన్నికైన నూతన కమిటీతో పాటు తెలంగాణ యూత్ వింగ్ 2025 వరకు ప్రాతినిధ్యం వహించనుంది. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన క్రెడాయ్ తెలంగాణ చైర్మన్ డి.మురళీకృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చురుకైన, దూరదృష్టి గల నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో పయనిస్తోంది. అభివృద్ధిని హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా జిల్లాలకు విస్తరించేలా విధానాలను అమలు చేస్తున్నారు. ఈ వృద్ధికి రియల్ ఎస్టేట్ రంగం కీలకమైన తోడ్పాటును అందిస్తుంది. రియల్ ఎస్టేట్ రంగం ఏడాది పొడవునా ఉపాధిని సృష్టిస్తుంది. స్థిరమైన, పర్యావరణ అనుకూలమైన వ్యాపారాన్ని పెంపొందించడమే ఇక్కడ కీలకంగా మారింది." అన్నారు. అప్రోచ్ రోడ్లు, జీపీ రోడ్ల గుర్తింపుతోపాటు, మాస్టర్ ప్లాన్ తయారు చేయడం అవసరం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్రమైన మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించడంలో ప్రభుత్వం క్రెడాయ్ ప్రతినిధులను నియమించుకోవాలని కోరారు. కొత్త లేఅవుట్‌లకు తగిన డెవలప్‌మెంట్ ఛార్జీలతో మాస్టర్ ప్లాన్ ఆధారంగా అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జీవో నెం. 111 భూముల్లో మాస్టర్‌ప్లాన్ ప్రకారం డిస్నీల్యాండ్, యూనివర్సల్ స్టూడియో వంటి పర్యావరణ అనుకూల వినోద పార్కులను ఏర్పాటు చేయాలని క్రెడాయ్ తెలంగాణ తరుపున ప్రభుత్వాన్ని కోరారు. దీంతో ప్రజల జీవనప్రమాణాలు మెరుగు పడతాయని, రాష్ట్రానికి పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందన్నారు.

**కొత్త కార్యవర్గ సభ్యులు వీరే...**

కొత్త బృందానికి అధ్యక్షుడిగా ఈ.ప్రేంసాగర్ రెడ్డి, ప్రెసిడెంట్ ఎలక్ట్‌గా కె. ఇంద్రసేనారెడ్డి, సెక్రటరీగా జి.అజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా బి.పాండురంగా రెడ్డి, పురుషోత్తంరెడ్డి, గుర్రం నర్సింహా రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కోశాధికారిగా జగన్ మోహన్ చిన్నాల, క్రెడాయ్ తెలంగాణ జాయింట్ సెక్రటరీలుగా వై.వెంకటేశ్వర్ రావు, బండారి ప్రసాద్, చేతి రామారావు, ఎం. ఆనంద్‌రెడ్డి నేతృత్వం వహించనుండగా క్రెడాయ్ యూత్ వింగ్ తెలంగాణ కోసం కోఆర్డినేటర్‌గా సి.సంకీర్త్ ఆదిత్య రెడ్డి, కార్యదర్శిగా రోహిత్ అశ్రిత్ బాధ్యతలు నిర్వహించనున్నారు.




క్రెడాయ్ తెలంగాణ ప్రెసిడెంట్ ప్రేంసాగర్ రెడ్డి అజెండాను వివరిస్తూ, "మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టడంతోనే హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాలోనూ రియల్ వ్యాపారం పుంజుకున్నది. రాష్ట్రంలో టీఎస్ రెరా ద్వారా ప్రీలాంచ్ సేల్స్‌ను అణిచివేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టైర్ 2, టైర్ 3 నగరాల్లో బిల్డర్లు, రియల్ వ్యాపారులు ఎదుర్కొంటున్న రియల్ సమస్యలను సత్వరమే పరిష్కరించేలా ప్రత్యేక కమిటీలతో క్రెడాయ్ సమన్వయం చేసేందుకు ఫోకస్ చేస్తోందని పేర్కొన్నారు. టీఎస్ రెరా నిబంధలను సజావుగా అమలు చేసందుకు తెలంగాణ వ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. టైర్ 2, టైర్ 3 నగరాల్లో నాణ్యత ప్రమాణాలను పెంచేలా క్రెడాయ్ తెలంగాణ కొత్త కార్యాలయంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. 34 జిల్లాల్లో 'స్కిల్లింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ని ఏర్పాటు చేయడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చన్నారు. ప్రస్తుతం 15 చాప్టర్లు ఉండగా, మరిన్ని కొత్త కార్యవర్గాలను తీసుకువస్తామన్నరు. జిల్లాల అంతటా ప్రాపర్టీ షోల నిర్వహణ, కొనుగోళ్లను విశ్వసనీయతను పెంచే ప్లాట్ ఫారం రూపొందిస్తామన్నారు. *క్రెడాయ్ తెలంగాణ ప్రెసిడెంట్ ఎలెక్ట్ కె. ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ... "భారతీయ రియల్ ఎస్టేట్ రంగం 2021 నాటికి $ 200 బిలియన్ల నుండి 2030 నాటికి $ 1 ట్రిలియన్ విలువైనదిగా అంచనా వేయబడింది. ఈ రంగం 2025 నాటికి దేశం యొక్క GDP కి 13% వాటాను అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం యొక్క చురుకైన విధానాలు మరియు ప్రయత్నాల కారణంగా రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగం గణనీయమైన స్థిరమైన వృద్ధిని సాధిస్తోందన్నారు. క్రెడాయ్ తెలంగాణ కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రం టెక్స్‌టైల్స్, ఆటోఅనుబంధాలు, ఫార్మా, హెల్త్ కేర్, ఐటి, ఐటిఇఎస్, ఏవియేషన్, ఫుడ్ ప్రాసెసింగ్ మొదలైన వివిధ పరిశ్రమల క్లస్టర్లను నెలకొల్పి పెట్టుబడులను ఆకర్షిస్తోందన్నారు. పారిశ్రామిక జోన్ల అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పన, ఆరోగ్య సంరక్షణ, ఉపాధి కల్పన ద్వారా రియల్ ఎస్టేట్ రంగానికి డిమాండ్ పెరిగిందన్నారు.



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మెగా మాస్-యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్'. స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో తమన్నా భాటియా, కీర్తి సురేష్, సుశాంత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర ఈ భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్ ను నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇటివలే విడుదలైన ట్రైలర్ టాప్ ట్రెండింగ్ లో వుంది. 'భోళా శంకర్' ఆగస్టు 11న విడుదల కానున్న నేపథ్యంలో హీరోయిన్ కీర్తి సురేష్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. రజనీకాంత్ గారికి చెల్లెలుగా చేశాను. ఇప్పుడు చిరంజీవి గారికి చెల్లెలు క్యారెక్టర్ చేశా... చాలా ఆనందంగా వుంది. రజనీకాంత్ గారితో సినిమా పూర్తిచేసిన తర్వాత భోళా శంకర్ ఆఫర్ వచ్చింది. మెగాస్టార్ చిరంజీవి, సూపర్ స్టార్ రజనీకాంత్.. ఇద్దరు బిగ్గెస్ట్ స్టార్స్ తో నటించాను. ఇంతకంటే ఏం కావాలి. చాలా హ్యాపీగా వుంది. భోళాలో మరో గొప్ప విశేషం.. చిరంజీవి గారితో డ్యాన్స్ చేసే అవకాశం కూడా దొరికింది. చిరంజీవి గారితో ఒక్క ఫ్రేమ్ లోనైనా డ్యాన్స్ చేయాలని వుండేది. కానీ ఇందులో రెండు పాటల్లో డ్యాన్స్ చేసే అవకాశం దొరికింది. సిస్టర్ క్యారెక్టర్ అనగానే డ్యాన్స్ చేసే అవకాశం వుండదేమో అని భయపడ్డా... కానీ ఇందులో నా క్యారెక్టర్ కి ఆ స్కోప్ వుంది. అన్నయ్యతో చాలా బబ్లీ, జాలీగా వుండే క్యారెక్టర్ కాబట్టి అది సూపర్ గా కుదిరింది. ఇందులో నా పాత్ర ఇది ప్రధానంగా బ్రదర్ సిస్టర్ స్టోరీ. బ్రదర్ సిస్టర్ ఎమోషన్ తో పాటు అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో పక్కా ప్యాకేజ్ గా వుంటుంది. చిరుగారు అనే పిలిస్తాను. చిరంజీవి గారితో అమ్మ పున్నమినాగు చిత్రంలో నటించారు. అప్పటి చాలా విషయాలు అమ్మ నాకు చెప్పింది. చిరంజీవి గారి ఎనర్జీ, డెడికేషన్, అలాగే సెట్ లో ఇచ్చిన సలహాలు సూచనలు గురించి చెప్పింది. చాలా కేరింగ్ గా చూసుకునేవారట. అమ్మ చాలా చిన్న వయసులో సినిమాల్లో వచ్చింది. అప్పుడు ఒక చిన్న పాపకి చెప్పినట్లు అన్ని విషయాలు చెప్పారట. ఈ విషయాన్ని చిరంజీవి గారితో నేను చెప్పినపుడు.. చిరంజీవి రియాక్షన్ నాకు చాలా సర్పైజ్ చేసింది. "మీ అమ్మగారు ఇంతే చెప్పిందా .. నేను తనతో ఇంకా చాలా చెప్పాను' అన్నారు. అప్పుడు చెప్పిన ప్రతి చిన్న విషయం ఆయనకి గుర్తువుంది. ఇన్నేళ్ళ తర్వాత కూడా ఆయన ఇంత గుర్తుపెట్టుకొని చెప్పడం అంటే మామూలు విషయం కాదు. 'మీ అమ్మ చాలా అమాయకురాలు. నువ్వు మాత్రం అలా కాదు. స్ట్రీట్ స్మార్ట్ నువ్వు' అని చిరంజీవి గారు అన్నారు. చిరంజీవి గారు సెట్ లో చాలా విలువైన సూచనలు ఇచ్చారు. ఇలా చేస్తే బావుటుందని చెప్పేవారు. రోజు చిరంజీవి గారి ఇంటి నుంచి భోజనం వచ్చేసేది. నాకు ఫలానాది కావాలని అడిగి మరీ తెప్పించుకునే దాన్ని. (నవ్వుతూ) ఫుడ్ అనేది మా మధ్య మెయిన్ టాపిక్ అయిపొయింది. ఉలవచారు,కాకరకాయ తెగ నచ్చాయి. ప్రతి రోజు ఇంటి నుంచి ఏం వస్తుందో మెనూ చెప్పేవారు. బ్యూటీఫుల్ జర్నీ ఇది.మెహర్ గారు ఈ కథ చెప్పినప్పుడు చాలా నచ్చింది. ఐతే అప్పుడే రజనీకాంత్ గారికి సిస్టర్ గా చేశాను కదా అని ఆయనతో చెప్పాను. పర్వాలేదని అన్నారు. మెహర్ గారు అందరినీ చాలా కంఫర్ట్ ఫుల్ గా చూసుకుంటారు.

# చిరంజీవి గారితో కలిసి నటించడం నా అదృష్టం

: కీర్తి సురేష్

# ఆకాశం దాటి వస్తావా
## ఆకట్టుకుంటోన్న టీజర్



ప్రముఖ నిర్మాత శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్ నుంచి ప్రొడక్షన్ నెం.2గా రూపొందుతోన్న సినిమా `ఆకాశం దాటి వస్తావా`. కొరియోగ్రాఫర్ యష్ ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. కార్తీక మురళీధరన్ హీరోయిన్. శశి కుమార్ ముతులూరి దర్శకత్వంలో హర్షిత్, హన్షిత ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్‌ను రిలీజ్ చేశారు నిర్మాతలు. 72 సెకన్ల నిడివి ఉన్న ఈ టీజర్ ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగింది. ఓ ఫీల్ గుడ్ లవ్ స్టోరీని చూడబోతోన్నట్టుగా అనిపించింది. ఓయ్ బాయ్ ఫ్రెండ్ మెటీరియల్.. ఎప్పుడూ ఇదే పనా? బోర్ కొట్టదా? అంటూ హీరోయిన్ మాట్లాడే మాటలు.. ఎప్పుడూ ఇంతే అందంగా ఉంటావ్.. నీకు బోర్ కొట్టదా? అంటూ హీరో చెప్పే సమాధానంతో టీజర్ మొదలవుతుంది. 'ఎన్ని సార్లు వస్తావ్ ఇలా?' అని హీరోయిన్ అనడం.. 'ఎన్ని సార్లైనా వస్తాను' అని హీరో అనడం.. 'ఎంత దూరమైనా వస్తావా?' అని హీరోయిన్.. 'అడిగి చూడు' అని హీరో.. 'అబ్బో అడినంత మాత్రానా సముద్రాలు దాటి ఆకాశం దాటి వస్తావా?' అంటూ హీరోయిన్ సంభాషణలతో టీజర్ సాగింది. ఈ టీజర్ ద్వారా సరికొత్త ప్రేమ కథను చూపించబోతోన్నట్టుగా దర్శక నిర్మాతలు చెప్పకనే చెప్పేశారు. ఈ టీజర్‌లో ర్యాంపీ నందిగాం అందించిన విజువల్స్, సింగర్ కార్తీక్ ఇచ్చిన మ్యూజిక్, యశ్ కార్తీక మురళీధరన్ కెమిస్ట్రీ అద్భుతంగా ఉంది. మొత్తానికి టీజర్‌తో సినిమా మీద అంచనాలు పెంచేశారు.



# డబుల్ ధమాకా

హిందీ సీరియల్స్ మరియు సినిమాలతో ఉత్తరాది ప్రేక్షకులను సుదీర్ఘ కాలంగా ఎంటర్టైన్ చేస్తున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ టాలీవుడ్ లో 'సీతారామం' సినిమా తో ఎంట్రీ ఇచ్చిన విషయం తెల్సిందే. హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందిన సీతారామం సినిమాలో దుల్కర్ సల్మాన్ కి జోడీగా ఈ అమ్మడు హీరోయిన్ గా నటించి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. సీతారామం తర్వాత తెలుగు లో వరుసగా ఈ అమ్మడికి ఆఫర్లు వచ్చాయి. కానీ ఈమె మాత్రం ఇప్పటి వరకు విజయ్ దేవరకొండ సినిమాతో పాటు నాని సినిమాలను మాత్రమే చేస్తోంది. ఆ రెండు సినిమాల తర్వాత ఈ అమ్మడికి టాలీవుడ్ లో స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు వస్తాయని ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు టాలీవుడ్ విషయం పక్కన పెడితే తాజాగా ఈ అమ్మడు కోలీవుడ్ నుండి బిగ్ ఛాన్స్ ని దక్కించుకుంది. ట్యాలెంటెడ్ హీరో శివ కార్తికేయన్ తాజా చిత్రంలో ఈమెను హీరోయిన్ గా ఎంపిక చేశారని తెలుస్తోంది. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో రూపొందుతున్న శివ కార్తికేయన్ సినిమా ప్రారంభానికి ముందే మంచి బజ్ ను కలిగి ఉంది. ఈ సినిమా కోసం చాలా మంది హీరోయిన్స్ ను యూనిట్ సభ్యులు పరిశీలించారు. చివరకు మృణాల్ ఠాకూర్ ను ఎంపిక చేశారని తెలుస్తోంది. నటనకు ఆస్కారం ఉన్న పాత్ర అవ్వడం వల్ల ఈ అమ్మడిని ఎంపిక చేశారు అంటూ వార్తలు వస్తున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కోలీవుడ్ లో ఎంట్రీ ఇవ్వబోతున్న ఈ అమ్మడు తాజాగా అరుదైన అవార్డు ను సొంతం చేసుకుంది. ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్ లో డైవర్సిటీ ఆఫ్ సినిమా అనే అవార్డుకు మృణాల్ ఠాకూర్ ఎంపిక అయింది. ఈ ప్రతిష్టాత్మక అవార్డు ను వచ్చే వారంలో మృణాల్ అందుకోబోతుంది. ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్ లో డైవర్సిటీ ఇన్ సినిమా అవార్డును సొంతం చేసుకోవడం పట్ల చాలా సంతోషంగా ఉందని.. అదే సమయంలో గౌరవం గా ఉందని మృణాల్ ఆనందం వ్యక్తం చేసింది. కోలీవుడ్ లో ఒక క్రేజీ ప్రాజెక్ట్ లో నటించే అవకాశం రావడంతో పాటు ఇలా ప్రతిష్టాత్మక అవార్డు కి ఎంపిక అవ్వడం పట్ల ఆమె అభిమానులు డబుల్ ధమాకా అంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో అభిమానులు తెగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



# దేవుడిలంటి మనిషీ పుస్తక ఆవిష్కరణ

సూపర్ స్టార్ కృష్ణ విగ్రహ ఆవిష్కరణ, దేవుడిలంటి మనిషీ పుస్తక ఆవిష్కరణ, సూపర్ స్టార్ కృష్ణ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం ఉదయం బు ర్రి పాలం లో జరిగింది. బు ర్రి పాలం గ్రామ ప్రజల ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని ఆయన సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ఆవిష్కరించారు. హీరో సుదీర్ బాబు , కృష్ణ గారి కుమార్తెలు పద్మావతి, మంజుల, ప్రియదర్శిని , జయ , రమేశ్ బాబు భార్య మృదుల, నన్నపనేని రాజకుమారి, నిర్మాతలు అచ్చిరెడ్డి, శాఖమూరి మల్లికార్జునరావు దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ film journalist vinayakarao రచించిన దేవుడి లాంటి మనిషి పుస్తకాన్ని సుధీర్ బాబు ఆవిష్కరించి ఆదిశేషగిరిరావు కు తొలి కాపీ అందించారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ కృష్ణ గారిలా నేను కూడా సినిమాను ఇష్టపడి, కష్టపడి ఈ రంగంలో కి వచ్చి మి అందరి అభిమానాన్ని పొందాను. బు ర్రి పాలం లో జరిగిన కృష్ణ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొనడం అదృష్టం గా భావిస్తున్నాను. అలాగే వినాయకరావు గారు రాసిన ఈ అద్భుతమైన పుస్తకం నా చేతుల మీదుగా విడుదల కావడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.దర్శకుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ కృష్ణగారు ఎప్పటికీ నంబర్ వన్. అటువంటి గొప్ప వ్యక్తి గురించి వినాయకరావు గారు పుస్తకం రాయడం అభినందనీయం అన్నారు. ప్రముఖ నిర్మాత అచ్చిరెడ్డి మాట్లాడుతూ. కృష్ణగారు నిర్మాతల హీరో. ఆయన నిజంగానే దేవుడి లాంటి మనిషి. ఆ విషయాన్ని ఈ పుస్తకం లో వినాయకరావు గారు చక్కగా ఆవిష్కరించారు అన్నారు.



# గ్లామర్ డోస్ పెంచిన పూజా

నిన్న,మొన్నటి వరకు టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ ఎవరు అంటే ముందుగా పూజా హెగ్డే పేరే వినపడేది. మొన్నటి వరకు ఆమె జోరు అలా సాగింది. ఇప్పడే కాస్త డల్ అయ్యింది. రెండు, మూడు సినిమాల ఛాన్సులు చేతుల వరకు వచ్చి చేజారాయి. కానీ లేకుంటే మరో రెండు ఏళ్లు పూజాకి తిరుగు ఉండేది కాదు

ప్రస్తుతం పూజా చేతిలో తెలుగులో ఎలాంటి సినిమాలు లేవు. అయినా, ఫ్యాన్స్ బాధపడకుండా ఉండేందుకు సోషల్ మీడియా ద్వారా మాత్రం అలరిస్తూనే ఉంటుంది. ఎప్పటికప్పుడు తన ఫోటోలు షేర్ చేసి మెస్మరైజ్ చేస్తూ ఉంటుంది. తాజాగా కూడా బార్బీ గర్ల్ లా ముస్తాబైంది.పింక్ కలర్ డ్రెస్ లో చాలా క్యూట్ గా ఉంది. పై నుంచి కింద వరకు పింక్ కలర్ సింగిల్ డ్రెస్ ధరించింది. అయితే, క్లీవేజ్ షో మాత్రం పక్కన పెట్టలేదు.ఈ డ్రెస్ లోనూ తన హాట్ అందాలు కనిపించేలా ఫోటోలకు ఫోజులు ఇవ్వడం విశేషం. ఈ ఫోటోలు ప్రస్తుతం ఆమె అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. హౌ క్యూట్ అంటూ కొందరు, గార్జియస్ అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ గా మారాయి. ఇదిలా ఉండగా, వరుణ్ తేజ్ ముకుంద సినిమాతో పూజ తెలుగు తెరుకు పరిచయమైంది. ఆ తర్వాత ఒక లైలా కోసం లో నాగచైతన్య సరసన నటించింది. ఈ రెండు సినిమాలు క్లిక్ అవ్వలేదు.మొదట్లో అందరూ బ్యాడ్ లక్ అనుకున్నారు. కానీ, తర్వాతే తాను అందరికీ గోల్డెన్ లెగ్ మారిపోయింది. రెండు వరస ఫ్లాప్ ల తర్వాత ఆమెకు అల్లు అర్జున్ సరసన డీజేలో నటించే అవకాశం వచ్చింది. అందులో గ్లామర్ డోస్ పెండచంతో అందరి దృష్టి ఆమెపై పడింది. కానీ అది కూడా క్లిక్ కాకపోవడంతో ముంబయి కి చెక్కేసింది.

# టిఎఫ్‌సిసి నంది అవార్డులపై తప్పుడు ప్రచారం

**టిఎఫ్‌సిసి చైర్మన్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్**



తెలంగాణ ఫిలింఛాంబర్ ఆఫ్ కామర్స్ (TFCC) నిర్వహిస్తున్న టిఎఫ్‌సిసి నంది అవార్డులకు దామోదర్ ప్రసాద్ మరియు సునీల్ నారంగ్‌కు ఎలాంటి సంబంధం లేదని టిఎఫ్‌సిసి చైర్మన్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ వివరించారు. టిఎఫ్‌సిసి నంది అవార్డులపై తప్పుడు ప్రచారం చేస్తున్న దామోదర్ ప్రసాద్ సునీల్ నారంగ్‌లపై ఆర్‌కె గౌడ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. టిఎఫ్‌సిసి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్.కె.గౌడ్ మాట్లాడారు. టిఎఫ్‌సిసి నంది అవార్డ్స్ పేరుతో సౌత్ ఇండియాలో ఆర్టిస్టులందరికీ అవార్డులు ఇస్తున్నామని, దీన్ని కాదనే హక్కు, విమర్శించే హక్కు దామోదర్ ప్రసాద్‌సునీల్ నారంగ్‌లకు ఎవరిచ్చారని ఆర్‌కె గౌడ్ ప్రశ్నించారు. టిఎఫ్‌సిసి పేరుతో ట్రేడ్ మార్క్(3471642 Dated 01022017),టిఎఫ్‌సిసి నంది అవార్డ్స్ రిజిస్ట్రేషన్ (Reg.No.449/2023) చేయించామని అన్నారు. అంతేకాదు టిఎఫ్‌సిసి నంది ఈవెంట్స్ పేరుతో దుబాయ్ ప్రభుత్వం నుండి లైసెన్స్ (License No.11931177 Dated 3152023) కూడా తీసుకున్నామన్నారు. దుబాయ్‌లో ఏర్పాటు చేసిన తన కంపెనీ ద్వారా సుమారు 30 నుంచి 40 మందికి వీసాలు ఇచ్చే అనుమతి కూడా సాధించామని చెప్పారు. సెప్టెంబర్ 28న ఆదివారం దుబాయ్‌లో టిఎఫ్‌సిసి నంది అవార్డుల వేడుక జరుగుతుందని తెలిపారు. ప్రముఖ నటులు మురళీ మోహన్, సుమన్, రోజారమణి, డైరెక్టర్ బి.గోపాల్, డైరెక్టర్ రేలంగి నరసిహారావు, ఎస్వీ కృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు అలీ చేతుల మీదుగా బ్రోచర్ విడుదల చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం టిఎఫ్‌సిసి నంది అవార్డులకు అనుమతితో కూడిన లెటర్ (ప్రొసీడింగ్స్ నెంB1/76/2023 Dated 25012023)కూడా ఇచ్చిందని తెలిపారు. ఎక్కడో గుజరాత్ నుంచి వచ్చిన సునీల్ నారంగ్, ఆంధ్రాకు చెందిన దామోదర్ ప్రసాద్ కలిసి నిజమైన తెలంగాణ బిడ్డలపై తప్పుడు ప్రచారం చేయడం తగదని అన్నారు. టిఎఫ్‌సిసిలో అన్ని ప్రాంతాల వారు,బెంగళూరు, తమిళనాడు, ముంబయ్, అనంతపూర్, తిరుపతి, కడప, కర్నూలు, విజయవాడ, వైజాగ్ తదిత ప్రాంతాలవారితో పాటు అన్ని భాషల వారు సభ్యులుగా ఉన్నారని తెలిపారు.



# 'మేక్ ఏ విష్' టీజర్ రిలీజ్

దర్శక నిర్మాతలు నటిస్తూ సినిమాలను తెరకెక్కించడం అరుదుగా జరగుతుంటుంది. మేక్ ఏ విష్ అనే సినిమా విషయంలో నిర్మాత మరియు దర్శకురాలు కూడా నటిస్తున్నారు. సంధ్య బైరెడ్డి నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని ఏకమ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద కిరణ్ కస్తూరీ నిర్మిస్తున్నారు. వీరితో పాటు మరొక హిరోయిన్ గా రచన యదనపూడి నటిస్తున్నారు. ఈ ముగ్గురు నటిస్తున్న మేక్ ఏ విష్ చిత్రం టీజర్ తాజాగా రిలీజ్ అయింది. 98 సెకన్ల నిడివి ఉన్న ఈ టీజర్ ఆద్యంతం ఉత్కంఠను రేకెత్తించేలా ఉంది. టీజర్ గమనిస్తే.. కాసేపు లవ్ స్టోరీ అనిపిస్తుంది.. ఇంకాసేపు సస్పెన్స్ థ్రిల్లర్ జానర్ అనిపిస్తుంది.. మళ్లీ వెంటనే క్రైమ్ డ్రామా అనిపిస్తుంటుంది. ఇలా అన్ని జానర్లను కలిపినట్టుగా ఈ టీజర్ చూస్తే అర్థం అవుతుంది. టీజర్‌తో సినిమా మీద అంచనాలు పెంచేసింది యూనిట్. హీరోయిన్లుగా కనిపించిన ఆ ముగ్గురు అమ్మాయిల చుట్టే కథ తిరుగుతుందనిపిస్తోంది. ఆ ముగ్గురూ కూడా టీజర్‌లో తమ ముద్ర వేశారు. ఈ టీజర్‌లో మహవీర్, అభిమన్యు, అడ్రిన్ రియలే కెమెరావర్క్, వారు అందించిన విజువల్స్ అద్భుతమనిపిస్తాయి. ప్రణీత్ కొట్టిన ఆర్ఆర్ అందరినీ ఆకట్టుకునేలా, సీన్లలో లీనమయ్యేలా అనిపిస్తుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.